ప్రభాత PRABHATA SURYA

# సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 5 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 89

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### బైక్‌ను ఎన్ని కి.మీ తర్వాత సర్వీస్ చేయాలి?

మీరు బైక్ సర్వీసింగ్ కోసం వెళ్ళిన ప్పుడల్లా సర్వీసింగ్ సమయంలో ఆయిల్ ఫిల్టర్, ఇంజిన్ ఆయిల్ మారుస్తారు. ఎయిర్ ఫిల్టర్ కూడా మారుస్తారు. ఆయిల్ వేయడమే కాకుండా చైన్ కూడా తనిఖీ చేస్తారు. బైక్ నడుపుతున్నప్పుడు మీరు చాలా విషయాలను గుర్తుంచు కోవాలి. మీరు బైక్ నడుపుతుంటే మీ బైక్‌ను ఎప్పుడు సర్వీస్ చేయించుకోవాలో మీరు తెలుసుకోవాలి. ప్రతి 2000 కి.మీ. కి బైక్ సర్వీస్ చేయాలి. సకాలంలో సర్వీస్ చేస్తే బైక్ పనితీరు, ఇంజిన్ లైఫ్, మైలేజ్ అన్నీ బాగా, బలంగా ఉంటాయి. కొత్త బైక్ మొదటి సర్వీస్ 500-750 కి.మీ. వద్ద చేయాలి.


విలేకరులు కావలెను


సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news





## మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను సెటిల్ చేసుకోండి

- ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా సెటిల్ చేసుకోండి
- సమస్య పరిష్కారం కోసం ఓ కమిటీని ప్రతిపాదిస్తున్నాం
- ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆలయ ట్రస్టు బోర్డుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది
- గత సుప్రీంకోర్టు తీర్పులో కొంత భాగాన్ని నిలుపుదల చేద్దాం.

సూర్య న్యూఢిల్లీ

150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన పురాతన బాంకే బిహారీ ఆలయానికి సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం-ఆలయ ట్రస్టుల మధ్య నెలకొన్న వివాదాన్ని ఉన్నత స్థాయి కమిటి మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. బృందావన్‌లో ఉన్న బాంకే బిహారీ కృష్ణ దేవాలయం అంశానికి సంబంధించి ఈరోజు(సోమవారం, ఆగస్టు 4వ తేదీ) జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రధానంగా రూ. 500 కోట్లను ఆలయ - మిగతా2లో

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక

## సభలో చర్చించి అన్ని రాజకీయపక్షాల అభిప్రాయాలను స్వీకరిస్తాం



- అనంతరమే భవిష్యత్ కార్యాచరణ
- కమిషన్ సూచనలను ప్రభుత్వం తప్పకుండా పాటిస్తుంది
- ఇందులో ఎలాంటి శషభిషలు లేవు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కాళేశ్వరం నివేదికకు మంత్రిమండలి ఆమోదం

సూర్య హైదరాబాద్

"ఊరు, పేరు, అంచనాలు మార్చి.. అవినీతికి పాల్పడి.. అక్రమాలకు పునాదులు వేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రోజు కూలిపోయింది. కమిషన్ స్పష్టంగా ఈ వివరాలన్నింటినీ పొందుపర్చింది. ఈ నివేదికను రాబోయే రోజుల్లో శాసనసభ, మండలిలోనూ ప్రవేశపెట్టి, అన్ని రాజకీయ పక్షాలకూ వారి అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పే అవకాశం కల్పించనున్నాం. ఈ మేరకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత.. భవిష్యత్ కార్యాచరణకు.. కమిషన్ సూచనలను అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఇందులో ఎలాంటి శషభిషలకు తావు లేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. "రాజకీయ కక్షపూరిత చర్యలు చేపట్టినట్టో.. ఎవరి మీదనో వ్యక్తిగతంగా ద్వేషంతో నిర్ణయాలు తీసుకున్నట్టో.. చర్చలకు తావివ్వకుండా.. ప్రభుత్వం పారదర్శకంగా పనిచేయాలనుకుంటోంది. కాబట్టే ఈ రోజు కమిషన్ నివేదికలోని అన్ని వివరాలను మీ ముందు పెట్టాం" అని సీఎం వెల్లడించారు. సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఇందులో 665 పేజీల జస్టిస్ - మిగతా2లో

## అసెంబ్లీ వేదికగానే నిజాలు చెబుదాం



- కాంగ్రెస్ అబద్ధాలకు 'కాళేశ్వరం' కమిషన్ ముసుగు తొడిగారన్న కేసీఆర్
- బీఆర్ఎస్‌పై చేస్తున్న విమర్శలనే నివేదికలో పొందుపరిచారు
- ఎర్రవల్లిలో పార్టీ ముఖ్యనేతలతో భేటీలో కేసీఆర్
- అసెంబ్లీకి హాజరై వాస్తవాలను వివరించే యోచన
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయించాలనే భావన
- నేడు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న హరీశ్‌రావు

సూర్య హైదరాబాద్

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అంతర్భాగమైన మేడిగడ్డ బరాజ్‌లో రెండు పియర్స్ కుంగుబాటును సాకుగా చూపిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు మండిపడ్డారు. గతంలో ప్రతిపక్ష పార్టీగా, నేడు అధికార పార్టీగా కాంగ్రెస్ వల్లెవేస్తూ వస్తున్న అబద్ధాలకు పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ముసుగు వేసి బీఆర్ఎస్‌పై బురద చల్లే ప్రయ త్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అబ ద్ధాలను అసెంబ్లీతోపాటు ప్రజాక్షేత్రంలోనూ ఎండగట్టాల ని పార్టీ నేతలను ఆదేశించారు. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం - మిగతా2లో



## హైదరాబాద్‌కు రెండు 'సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లు'

- ఏడు సెంటర్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చనుందని
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- వీటి ఆర్‌అండ్‌డీ కోసం రూ.500 కోట్లు, అంతర్జాతీయ స్థాయి మానవ వనరుల అభివృద్ధి కోసం రూ.500 కోట్లు

సూర్య హైదరాబాద్

దేశంలో క్రిటికల్ మినరల్స్ పరిశోధనల కోసం దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఏడు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల్లో రెండు హైదరాబాద్‌కు కేటాయించినట్లు కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో ఒకటి హైదరాబాద్ ఐఐటీ, మరొకటి నాన్‌ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్(ఎన్ఎఫ్‌టీడీసీ)లో నెలకొల్పనున్నట్లు వెల్లడించారు. మిగతా వాటిని - మిగతా2లో

## మళ్లీ సుంకాలు పెంచుతా!



- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లతో చిర్రెత్తిపోయిన ట్రంప్
- అక్కసుతో భారత్‌పై మరోసారి దిగుమతి సుంకాలు పెంచుతానని ప్రకటన
- ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టిన భారత్
- అమెరికా, యురోపియన్ యూనియన్ కక్షగట్టాయన్న కేంద్ర ప్రభుత్వం

## ఎస్ఐఆర్‌పై చర్చకు పట్టు స్తంభించిన లోక్‌సభ



- బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ఆపాలని విపక్ష సభ్యుల డిమాండ్
- అర్ధంతరంగా మంగళవారానికి వాయిదా
- పార్లమెంట్ ఉభయ సభల సభాకార్యకలాపాలకు బదులు ఎస్ఐఆర్ అంశంపైనే చర్చకు విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో లోక్‌సభ అర్ధంతరంగా వాయిదా
- విపక్షసభ్యుల నిరసనల కారణంగా కనీసం ఒక్క బిల్లు కూడా సభామోదానికి నోచుకోలేదని అధ్యక్షస్థానం



## ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల హబ్‌గా తెలంగాణ

### అందరి సహకారంతో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతాం
### 'ఎలీ లిల్లీ' జీసీసీ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

సూర్య హైదరాబాద్

మీ అందరి సహకారంతో తెలంగాణను భారతదేశ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మాత్రమే కాకుండా.. ప్రపంచంలోనే ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలకు నంబర్ వన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. మనమందరం కలిసి కొత్త ఆవిష్కరణలు చేద్దామని, ప్రజల జీవితాలను మారుద్దామని, ప్రపంచ - మిగతా2లో

# అసెంబ్లీకి ఘోష్ నివేదిక

-మొదటిపేజీ తరువాయి

పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రవేశపెట్టారు. దీనిపై ముగ్గురు అధికారుల కమిటీ రూపొందించిన సంక్షిప్త నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. అనంతరం జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను మంత్రిమండలి ఆమోదించింది. తర్వాత నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వివేక్, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నంప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, సీతక్క, కొండా సురేఖ, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.

**మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం**

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "2007–08లో ఉమ్మడి ఏపీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టును తెలంగాణ రాష్ట్రం వచ్చిన సంవత్సరంన్నర తర్వాత మార్చారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ పేరిట తుమ్మిడిహెట్టి దగ్గరి నుంచి చేవెళ్ల వరకూ తీసుకురావాలన్న ప్రణాళికలను ఆనాటి సీఎం కేసీఆర్ మార్చి.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించారు. 2015–16లో మొదలుపెట్టి 2018–19లోపు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చామని కేసీఆర్ చెప్పారు. నిర్మించిన కొద్ది కాలానికే 2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం..అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పగుళ్లు రావడంతో.. ప్రాజెక్టులు ప్రమాదంలో పడ్డాయని సాంకేతిక నిపుణులు, ఎన్డీఎస్ఏ సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు గుర్తించాయి. వాటిపై విచారణ చేపట్టాయి.ప్రణాళిక, నిర్మాణ, నిర్వహణ లోపాలున్నాయని, పూర్తిస్థాయిలో విచారణ జరగాలని.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికల్లో సూచించాయి. ఆ సందర్భంలో పీసీసీ అధ్యక్షుడుగా ఉన్న నేను, మా నాయకుడు రాహల్‌గాంధీ మేడిగడ్డను సందర్శించాం. ఇందులో అవినీతి, అశ్రితపక్షపాతం, నిర్లక్ష్య వైఖరి, ఎన్నో లోపాలతో కూడుకున్న నిర్ణయాలున్నాయని, అందువల్లే రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం పూర్తిగా కూలిపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. న్యాయ విచారణకు ఆదేశిస్తామని ఆనాడు మాట ఇచ్చాం. ఆ మాట ప్రకారం.. 14.03.2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను విచారణకు నియమించాం. దాదాపు 16 నెలలు ఘోష్



కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. దాన్ని సంక్షిప్తంగా విశ్లేషించడానికి ప్రభుత్వం నియమించిన ముగ్గురు అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గ సమావేశంలో వివరించాం. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను మంత్రివర్గంలో ప్రవేశపెట్టి ఆమోదించాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

"భారాస ఈ నివేదికను తప్పుపట్టడం సహజమే. తమకు అనుకూలంగా ఉంటే ఒక రకంగా.. తమ తప్పులను ప్రశ్నిస్తే మరో రకంగా మాట్లాడడం వారికున్న అలవాటే. ఇది ఒక స్వతంత్ర న్యాయ విచారణ కమిషన్. ప్రభుత్వ నివేదిక కాదు. దీనిపై ఇక ఎవరు ఏ రకంగా మాట్లాడతారు.. ఏ రకంగా విశ్లేషిస్తారు.. అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా" అని ఒక ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు. "భారాస ఎమ్మెల్సీ కవిత కూడా ఘోష్ కమిషన్‌కు తన అభిప్రాయాలు చెప్పాల్సింది. ఇప్పుడు నివేదిక ఇచ్చిన తర్వాత ఆమె ఎవరిని ప్రశ్నిస్తున్నారు?" అని మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

**ఆ మూడు బ్యారేజీల దుస్థితికి కారణం కేసీఆర్**

**-డిప్యూటీ సీఎం భట్టి**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీల దుస్థితికి అప్పటి సీఎం కేసీఆర్ కారణమని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు."ఈ మూడు బ్యారేజీల నిర్మాణం కేసీఆర్, హరీశ్‌రావు వ్యక్తిగత నిర్ణయమే తప్పు... ప్రభుత్వ అధికారిక నిర్ణయం కాదు. బ్యారేజీల ప్రణాళిక, నిర్మాణం, నిర్వహణలో అక్రమాలు, అవకతవకలకు జవాబుదారీ కేసీఆర్ అని కమిషన్ తేల్చింది. జలవనరుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రూ.లక్ష కోట్ల పెట్టుబడితో కట్టిన మేడిగడ్డ కుంగిపోయింది. ప్రజాధనం దుర్వినియోగమైంది. నీళు లేవన్న కారణంతో తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజీని మార్చామని 2016లో నాటి సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పారు. విశ్రాంత ఇంజినీర్లతో కూడిన నిపుణుల కమిటీ సూచన మేరకు మార్చామని చెప్పడం అవాస్తవమని తేలింది. సొంత నిర్ణయం తీసుకున్న ఆయన.. అసెంబ్లీని తప్పుదోవ పట్టించారు. కేసీఆర్, హరీశ్‌రావు ఉద్దేశపూర్వకంగా నిపుణుల కమిటీ నివేదికను పరిగణనలోకి తీసుకోలేదు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదనడం సరైనది కాదు. సబ్‌కమిటీ నిర్ణయానికి మంత్రిమండలి ఆమోదం లభించిందని అప్పటి ఆర్థిక మంత్రి చెప్పడం సరికాదు. ఆయన తప్పుగా రిపోర్టు చేశారని కమిషన్ తెలిపింది. రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యాన్ని కాపాడటంలో నిబద్ధత లేకుండా ఆయన వ్యవహరించారు. అన్నారం, సుందిళ్ల ప్రదేశాల్లో బ్యాక్‌వాటర్ స్టడీస్ తదితర క్షేత్రస్థాయి కీలక అధ్యయనాలు, పరిశోధనలు లేకుండా డిజైన్లు చేశారు. వ్యక్తిగత నిర్ణయాలు, అనవసర జోక్యం, అవినీతితో ప్రజాధనం భారీగా వృథా అయింది" అని భట్టి పేర్కొన్నారు.

# నల్గొండను విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం

నల్గొండ:

నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.నల్గొండ జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు. రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్



యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా, బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికిచర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాథసాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యుంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు.అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## హైదరాబాద్‌కు రెండు 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు'

-మొదటిపేజీ తరువాయి

బాంబే ఐఐటీ, ధన్‌బాద్ ఐఐటీ–ఐఎస్ఎం, ఐఐటీ రూర్కీ, భువనేశ్వర్ సీఎస్ఐఆర్–ఐఎంఎంటీ, జంషెడ్‌పుర్‌లోని సీఎస్ఐఆర్–ఎన్ఎంఎల్‌ల్లో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడు సెంటర్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చనుందని వెల్లడించారు. వీటి ఆర్అండ్‌డీ కోసం రూ.500 కోట్లు, అంతర్జాతీయ స్థాయి మానవ వనరుల అభివృద్ధి కోసం రూ.500 కోట్లు అందించనున్నట్లు వివరించారు. దీనివల్ల హైదరాబాద్‌లోని ఐఐటీ, ఎన్ఎఫ్‌టీడీసీలు క్రిటికల్ మినరల్స్ రంగంలో లోతైన పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందన్నారు.

**శ్రీవారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ**

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సేనాధిపతి విష్వక్సేనులవారిని సాయంత్రం ఆలయ మాడవీధుల మీదుగా వసంత మండపానికి వేంచేపు చేశారు. అనంతరం మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ, వైదిక కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం నుంచి ఈ నెల 7వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు.

## ప్రపంచ ఆరోగ్య ఆవిష్కరణల హబ్‌గా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును పునర్నిర్వచిద్దామని పిలుపునిచ్చారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ 'ఎలీ లిల్లీ' హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్(జీసీసీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సంస్థ జీసీసీని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగంలో ఈ రోజు ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో చేసిన ప్రయత్నాల ఫలితంగానే.. ఈ రోజు హైదరాబాద్ నగరం జీసీసీల రాజధానిగా ఎదిగింది. ఇందుకు ఈ కార్యక్రమమే తిరుగులేని నిదర్శనం. తెలంగాణపై నిరంతర నమ్మకం ఉంచి.. అండగా నిలిచి.. అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్నందుకు పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రపంచ శ్రేణి కార్పొరేషన్లకు, కంపెనీలకు ధన్యవాదాలు. ఈరోజు ప్రారంభమైన ఎలీ లిల్లీ నూతన కేంద్రం.. ఆ సంస్థ గ్లోబల్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడానికి ఉపయోగపడుతుంది. ఈ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సెంటర్.. ప్రపంచవ్యాప్తంగా రోగులకు పరిష్కారాల కోసం పరిశోధనలో కీలకపాత్ర పోషిస్తుంది. హైదరాబాద్ నగరంలో ప్రతిభ ఉంది. నాయకత్వం ఉంది. విజన్ ఉంది. మంచి పాలసీ ఉంది. మౌలిక సదుపాయాలున్నాయి. అందుకే ఎలీ లిల్లీ లాంటి గ్లోబల్ లీడర్‌కు ఇది అనుకూలమైన కేంద్రంగా మారింది. మధుమేహం, ఆంకాలజీ, ఇమ్యునాలజీ, న్యూరోసైన్స్ రంగాల్లో ఆ సంస్థ కృషి ఒక గేమ్‌ఛేంజర్‌గా నిలిచిపోతుంది. నేను, మా ప్రభుత్వం అన్నీ వేళలా మీకు అండగా ఉంటాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**త్వరలోనే కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీ**

**-మంత్రి శ్రీధర్‌బాబు**

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ "తెలంగాణలో త్వరలోనే కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. 2024–25లో హైదరాబాద్‌లో 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. ఇది దేశంలోనే ఒక రికార్డు. మాకు, ఇతర రాష్ట్రాలకు పోలికే లేదు. మాకు మేమే పోటీ. 2025–26లో 100 జీసీసీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. తెలంగాణను మెడ్ టెక్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఇప్పటికే మన దగ్గర దిగ్గజ సంస్థలు నోవార్టిస్, ఆస్ట్రాజెనికా, మెడ్‌ట్రానిక్ లాంటివి ఎన్నో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఈ జాబితాలో ఎలీ లిల్లీ కూడా చేరడంతో.. మెడ్ టెక్ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## అసెంబ్లీ వేదికగానే అసలు నిజాలు చెబుదాం

-మొదటిపేజీ తరువాయి



చేశారు. ఎర్రవల్లి నివాసంలో కొన్ని రోజులుగా పార్టీ కీలక నేతలు కె. తారక రామారావు, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో వరుస భేటీలు జరుపుతున్న కేసీఆర్.. సోమవారం కూడా వారితో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. బీజేపీ ప్రేరేపిత జాతీయ డ్యామ్‌ల భద్రత ప్రాధికార సంస్థ (ఎన్డీఎస్ఏ)ను అడ్డుపెట్టుకొని తయారు చేయించిన నివేదికపై ప్రజలకు వాస్తవాలు వివరించాలని కేసీఆర్ ఆదేశించినట్లు బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి చర్చిస్తామని సీఎం రేవంత్ చేసిన ప్రకటనపై ఈ భేటీలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. గతంలో అధికారపక్షంగా రాష్ట్రంలో సాగునీటి రంగం స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో ప్రజలకు వివరించినట్లుగానే కమిషన్ విచారణ నివేదికపైనా స్పందించాలని కేసీఆర్ అభిప్రాయపడ్డట్లు తెలియవచ్చింది.

ఈ అంశంపై తానే అసెంబ్లీకి స్వయంగా హాజరై వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలనే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఏ తప్పూ చేయనందునే పీసీ ఘోష్ కమిషన్ విచారణకు తనతోపాటు హరీశ్‌రావు హాజరై వివరణ ఇచ్చిన విషయాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా ప్రస్తావించారని... అదే రీతిలో అసెంబ్లీ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేసిన విమర్శలు, ఆరోపణలను తిప్పికొట్టాలని ఆయన భావిస్తున్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రభుత్వం వ్యవహరించే తీరునుబట్టి అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో కుమ్మక్కై కక్షపూరిత చర్యలకు పాల్పడితే అనుసరించాల్సిన వ్యూహంపైనా కేసీఆర్ ఈ భేటీలో చర్చించినట్లు తెలియవచ్చింది.

**నేడు కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికలో ఎంచుకున్న అంశాలను మాత్రమే కేబినెట్‌లో ప్రభుత్వం చర్చించినట్లు బీఆర్ఎస్ అభిప్రాయపడుతోంది. సోమవారం కేబినెట్‌లో చర్చించిన కమిషన్ సంక్షిప్త నోట్‌లోని అంశాలను పార్టీ నేతలకు వివరించి ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ ముఖ్య నేతలకు కమిషన్ నివేదికలోని డొల్లతనాన్ని, రేవంత్ సర్కారు కుట్రలను ప్రజలకు విడమర్చి చెప్పాలని హరీశ్‌రావును కేసీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో కమిషన్ నివేదికపై ప్రభుత్వ కార్యదర్శుల త్రిసభ్య కమిటీ ఇచ్చిన సంక్షిప్త నివేదికలో పేర్కొన్న వివరాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ ప్రజెంటేషన్‌ను రాష్ట్రవ్యాప్తంగా పార్టీ ముఖ్య నేతలు వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని కేడర్‌ను కేటీఆర్ ఆదేశించారు. ప్రజెంటేషన్ అనంతరం ముఖ్య నేతలు ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ తీరును ఖండించాలని నిర్దేశించారు.

**నేడు ఢిల్లీకి కేటీఆర్**

కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధి బృందం మంగళవారం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరిగే సమావేశానికి హాజరు కానుంది. ఎన్నికల సంస్కరణలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళితోపాటు వివిధ పార్టీలు సమర్పించిన పెండింగ్ ప్రతిపాదనలపై చర్చలు జరగనున్నాయి.

# మళ్లీ సుంకాలు పెంచుతా!

న్యూయార్క్/వాషింగ్టన్/ న్యూఢిల్లీ

భారతీయ సరకులపై కొత్తగా 25 శాతం దిగుమతి సుంకాల మోత మొదలై వారమన్నా గడవకముందే ట్రంప్ తన తెంపరితనాన్ని మరోసారి బయటపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య బెదిరింపులకు చిరునామాగా మారిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి భారత్‌పై తన ఆగ్రహజ్వాలలను టారిఫ్‌ల రూపంలో వెళ్లగక్కనున్నారు. చమురును రష్యా నుంచి భారత్ విపరీతంగా కొనుగోళ్లు చేస్తుండటంతో రష్యాకు లాభాల పంట పండుతోందని, ఇందుకు భారతే ప్రధాన కారణమని ట్రంప్ మరోమారు ఆరోపించారు. రష్యా లాభాలకు కారణమవుతున్న భారత్‌పై మళ్లీ టారిఫ్‌లను విధిస్తానని ట్రంప్ సోమవారం తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'ఖాతాలో ఒక సుదీర్ఘ పోస్ట్‌చేశారు. భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు ఐదు రోజుల క్రితమే అమల్లోకి వచ్చిన విషయం తెల్సిందే. "రష్యా నుంచి భారత్ విపరీతంగా భారీ ఎత్తున ముడి చమురును కొనుగోలు చేస్తోంది. సొంత అవసరాల కోసం మాత్రమే కాదు ఇతర దేశాలకు తిరిగి రీసేల్ చేసేందుకూ రష్యా నుంచి ఆయిల్‌ను కొంటోంది. ఇలా కొన్న ఆయిల్‌ను అక్రమంగా ఓపెన్‌మార్కెట్ పద్ధతిలో విదేశాలకు అమ్ముకుని లాభాలు గడిస్తోంది. భారత్ తన లాభాలను చూసుకుంటోందిగానీ రష్యా ఏ స్థాయిలో లాభాల పంట పండిస్తోందో భారత్ పట్టించుకోవట్లేదు. భారత్‌కు ముడి చమురును విక్రయించడం ద్వారా వచ్చిన నగదు ఆదాయాన్ని నేరుగా ఉక్రెయిన్ యుద్ధం కోసం మంచి నీళ్లలా ఖర్చు పెడుతోంది. దీంతో రష్యా దాడుల్లో ఉక్రెయిన్‌లో లెక్కలేనంత మంది ప్రాణాలు కోల్పోతున్నారు. రష్యా ఒక యుద్ధ యంత్రంలా



మారిపోయింది. భారత్‌కు ఇవేం పట్టవు. అందుకే భారత్‌పై మళ్లీ దిగుమతి సుంకాలను పెంచుతా"అని ట్రంప్ ప్రకటించారు. ఉక్రెయిన్%-%రష్యా యుద్ధానికి పూర్వం భారత చమురు దిగుమతుల్లో రష్యావాటా కేవలం 0.2 శాతం కాగా ఆతర్వాతి రోజుల్లో అది 35 నుంచి 40 శాతానికి ఎగబాకడం విశేషం. ఈ నేపథ్యంలోనే రష్యా, భారత్ చమురు వాణిజ్య బంధాన్ని తెంపేందుకు ట్రంప్ కంకణం కట్టుకున్నారు. జూలైలో భారత్ మొత్తం ముడి చమురు దిగుమతుల్లో రష్యా వాటా 36 శాతంగా ఉండటం గమనార్హం.

**తీవ్రంగా ప్రతిస్పందించిన భారత్**

మరోమారు దిగుమతి టారిఫ్‌ల మోత మోగిస్తానన్న ట్రంప్ వ్యాఖ్యలపై మోదీ సర్కార్ తీవ్రంగా స్పందించింది. ఏ దేశం నుంచి ఏమేం కొనాలి, ఎంత కొనాలి అని నిర్ణయించుకునే స్వేచ్ఛ... సార్వభౌమత్వ దేశమైన భారత్‌కు ఉందని కేంద్ర ప్రభుత్వం సోమవారం స్పష్టంచేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదలచేసింది. "ఉక్రెయిన్ యుద్ధానికీ భారత చమురు కొనుగోళ్లకు ఎలాంటి సంబంధం లేదు. అయినాసరే ఉక్రెయిన్ సమరం మొదలయ్యాక రష్యా నుంచి మేం చమురును దిగుమతి చేసుకుంటుంటే అమెరికా, యురోపియన్ యూనియన్లు ఉద్దేశపూర్వకంగా భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం మొదలయ్యాక భారత్‌కు విదేశాల నుంచి దిగుమతి కావాల్సిన ముడి చమురు సరఫరాలో ఆటంకాలు తలెత్తాయి. దీంతో చమురు తక్షణ అవసరాల కోసం రష్యా నుంచి దిగుమతులను పెంచుకున్నాం. భారతీయ వినియోగదారుల ఇంధన అవసరాలు తీర్చేందుకు, అనువైన ధరలకు ఇంధనాలను అందించేందుకు రష్యాపై ఆధారపడాల్సి వచ్చింది. అంతర్జాతీయంగా చమురు సరఫరాలో అస్థిరత ఏర్పడిన సందర్భాల్లో దిగుమతి సంక్షోభం తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది. అయినా రష్యాతో మా వాణిజ్యంపై ఇష్టారీతిగా మాట్లాడే ఇవే దేశాలు రష్యాతో వాణిజ్యంచేస్తున్నాయికదా. స్వయంగా అమెరికా సైతం రష్యాపై ఆధారపడుతోంది. అమెరికా తమ అణువిద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసం యురేనియం హెగ్జాఫ్లోరైడ్‌ను, విద్యుత్‌వాహనాలు, ఎరువుల పరిశ్రమల్లో వాడేందుకు పల్లాడియంను రష్యా నుంచి అమెరికా ఇప్పటికీ దిగుమతి చేసుకుంటోంది. 2024లో రష్యాతో యురోపియన్ యూనియన్ ఏకంగా 67.5 బిలియన్ యూరోల వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఇలాంటి దేశాలు కేవ లం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించడం సహేతుకం అనిపించుకోదు. ప్రపంచంలోని ప్రధానమైన ఆర్థికవ్యవస్థల్లో ఒకటైన భారత్ సైతం తన సొంత జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రత కోసం స్వీయ నిర్ణయాలు గతంలో తీసుకుంది. ఇకమీదటా ఇదే ఒరవడి కొనసాగిస్తుంది"అని భారత్ తెగేసి చెప్పింది.

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను సెటిల్ చేసుకోండి

-మొదటిపేజీ తరువాయి



నిధులతో దేవాలయ అభివృద్ధి పనులను చేపట్టడానికి యూపీ ప్రభుత్వం సిద్ధం కాగా, ఆలయ ట్రస్టు అభ్యంతరం వ్యక్తం చేయడంపై ఇది సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది.

ఆలయ నిధులను అభివృద్ధికి వాడటానికి మే 15వ తేదీన సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వగా, తాజా తీర్పులో ఆ వివాదాన్ని ఓ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా సెటిల్ చేసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో గత తీర్పును ఉపసంహరించుకోవాలని ధర్మాసనం మౌఖికంగా ప్రతిపాదించింది ప్రస్తుత ధర్మాసనం.

**తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే..**

బాంకే బిహారీ ఆలయం-యూపీ ప్రభుత్వం వివాదంపై జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన సుప్రీంకోర్టు ఇలా వ్యాఖ్యానించింది. ' బృందావన్‌లోని బాంకే బిహారీ టెంపుల్‌కు తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే. ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా సెటిల్ చేసుకోండి. సమస్య పరిష్కారం కోసం ఓ కమిటీని ప్రతిపాదిస్తున్నాం. ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆలయ ట్రస్టు బోర్డుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది. గత సుప్రీంకోర్టు తీర్పులో కొంత భాగాన్ని నిలుపుదల చేద్దాం. హైకోర్టు మాజీ న్యాయమూర్తి లేక సీనియర్ రిటైర్డ్ జిల్లా జడ్జి ఇరు పక్షాలకు ధర్మకర్తగా ఉంటారు' అని స్పష్టం చేసింది.

**ఇదీ ఆలయ చరిత్ర..**

1862లో నిర్మించబడిన ఈ ఆలయం రాజస్తానీ శైలిలో నిర్మించబడింది

ఉత్తరప్రదేశ్‌లోని బాంకే బిహారీ ఆలయం బృందావన్‌లో ఉన్న శ్రీకృష్ణ భక్తులకు అత్యంత పవిత్రమైన స్థలాలలో ఒకటి.

**ఆధ్యాత్మికతతో నిండిన ప్రదేశం.**

ఇక్కడ శ్రీ బాంకే బిహారీగా పూజించబడే కృష్ణుడు, బాలరూపంలో దర్శనమిస్తాడు.

ప్రత్యేకత: ఈ ఆలయంలో గంటలు మోగించరు, హారతులు ఇవ్వరు

ఇది భక్తి శ్రద్ధలకు అడ్డురాకుండా ఉండేందుకు అనాదిగా వస్తున్న ఆచారం.

ఏడాదిలో ఒక్కసారి మాత్రమే, అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు దేవుని పాదాలను దర్శించగలుగుతారు.

వివాదం ఇలా.. ఆలయ అభివృద్ధికి సంబంధించి యూపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం ఆలయ ట్రస్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తద్వారా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గత మే నెలలో సుప్రీంకోర్టు తీర్పును వెలువరిస్తూ.. రూ. 500 కోట్లను కారిడార్ ప్రాజెక్ట్ కింద ఆలయ అభివృద్ధి కోసం వాడుకోవచ్చని స్పష్టం చేసింది.

యూపీ ప్రభుత్వంతో బాంకే బిహారీ టెంపుల్ ట్రస్టు మధ్య వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి కారణం రూ. 500 కోట్ల కారిడార్ ప్రాజెక్ట్. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ ప్రణాళికను తీసుకురాగా, ఆలయ ట్రస్ట్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

దీనిపై మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. గత తీర్పును మౌఖికంగా నిలుపుదల చేస్తూ దీనిపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదించింది. దీన్ని హైకోర్టు లేదా, జిల్లా కోర్టు మాజీ జడ్జిల ద్వారా ఓ కమిటీ ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వంతో వివాదాన్ని పరిష్కరించడమే సరైన మార్గంగా పేర్కొంది.

**ఆలయ వారసత్వం దెబ్బతింటుందనే..**

యూపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆలయ అభివృద్ధి-నిధులు ఆర్డినెన్స్‌పై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఒకవైపు ఆలయ ట్రస్ట్ అభ్యంతరంతో పాటు స్థానిక ప్రజలు కూడా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పేరుతో మరమ్మత్తులు చేపడితే ఆలయ వారసత్వం, వాస్తవికత దెబ్బతింటుందని అభిప్రాయం వ్యక్తమైంది. ఇది సున్నితమైన అంశం కావడంతో పాటు ఆధ్యాత్మిక వైభవం, సంప్రదాయాల సమతుల్యతలపై అనేక ప్రశ్నలు లేవనెత్తింది.

# రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వం బయటపడింది

## 'సుప్రీం' మదలింపుపై బీజేపీ నేతల వ్యాఖ్యలు..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతను సర్వోన్నత న్యాయస్థానం మందలించింది. నిజమైన భారతదేశ పౌరుడు అయితే ఇలాంటి వ్యాఖ్య చేసి వుండేవారు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాకు బదులుగా పార్లమెంట్‌లో ఆయా అంశాలను ఎందుకు మాట్లాడలేదని నిలదీసింది. అయితే, సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిరాధాఅమైన వాదనలు చేసినందుకు సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించిందన్నారు. వేల చదరపు కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా సైన్యం ఆక్రమించిందని రాహుల్ చేసిన ప్రకటన దేశానికి హానికరమని.. మన సాయుధ దళాల నైతికతను తగ్గిస్తుంద న్నారు. ఇలాంటి నిరాధారమైన ప్రకటనలు చేయొద్దని రాహుల్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. అయినా తమ మాట వినడం లేదన్నారు. కనీసం సుప్రీంకోర్టు హెచ్చరించినందుకు సంతోషంగా ఉన్నానన్నారు. భారతీయుడిగా రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యలు చేసిందన్నారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మండిపడ్డారు. సైన్యం ధైర్య సాహసాలు ప్రదర్శించి చైనా సైన్యాన్ని వెనక్కి పంపిస్తే.. చైనా సైన్యం అరుణాచల్ ప్రదేశ్‌లో 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని చెప్పడం సరికాదన్నారు. నిజమైన భారతీయులైతే ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారు కాదని కోర్టు అనడం రాహుల్ గాంధీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయనన్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ఎంత పరిణితి చెందిన వారని ఆయన ప్రశ్నించారు. చైనా సైన్యం ఆక్రమించిన రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి కాదని విమర్శించారు. 2020 గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణను ఉద్దేశించి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చైనా 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఆయన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్. సైన్యంపై రాహుల్ గాంధీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అయితే, ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమని రాహుల్ కొట్టిపడే శారు. ఆ తర్వాత 2023 జనవరిలో జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లోనూ, చైనా మన భూమిని ఆక్రమించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు జారీ చేసింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంను ఆశ్రయించారు. రాహుల్‌పై లాయర్ వివేక్ తివారీ కేసు దాఖలు చేశారు. రాహుల్ పిటిషన్‌పై దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. 2వేల చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కదా? అని జస్టిస్ దత్తా ప్రశ్నించారు. మీరు అక్కడ ఉన్నారా? మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా? అంటూ ప్రశ్నలు సంధించారు. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది సింఘ్వీ వాదనలు వినిపించారు. ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్‌కు లేదని తెలిపారు.

## ఎస్ఐఆర్‌పై చర్చకు పట్టు స్తంభించిన లోక్‌సభ

న్యూఢిల్లీ

అత్యంత వివాదాస్పదంగా మారిన బిహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అంశం మరోసారి పార్లమెంట్‌ను స్తంభింపజేసింది. పార్లమెంట్ ఉభయ సభల సభాకార్యకలాపాలకు బదులు ఎస్ఐఆర్ అంశంపైనే చర్చకు విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో లోక్‌సభ అర్ధంతరంగా మంగళవారానికి వాయిదాపడింది. వర్షాకాల సమావేశాలు మొదలయ్యాక లోక్‌సభలో విపక్షసభ్యుల నిరసనల కారణంగా కనీసం ఒక్క బిల్లు కూడా సభామోదానికి నోచుకోలేదని అధ్యక్షస్థానంలో ఉన్న స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నినాదాలు మాని విపక్షసభ్యులు తమ తమ సీట్లలో కూర్చోవాలని విజ్ఞప్తిచేసినా ఎవరూ పట్టించుకోలేదు. సోమవారం ఉదయం లోక్‌సభ మొదలుకాగానే విపక్ష సభ్యులు తమ సీట్లలోంచి లేచి వెల్‌లోకి దూసుకొచ్చారు. ఎస్ఐఆర్‌పై చర్చించాలని నినాదాలుచేశారు. ప్రభుత్వ వ్యతిరేక, ఎస్ఐఆర్ వ్యతిరేక ప్లకార్డులు చేతబూని ఆందోళన కొనసాగించారు. దీంతో సభను మధ్యా హ్నం రెండు గంటల వరకు వాయిదావేశారు. తర్వాత సభ మొదలవగానే కాంగ్రెస్ సభ్యులు మళ్లీ ఇదే అంశంపై చర్చకు మొండిపట్టుబట్టారు. దీంతో సభాధ్యక్షస్థానంలో కూర్చున్న జగదాంబికాపాల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. "ఈరోజు రెండు కీలక క్రీడా బిల్లులను సభలో చర్చించి, ఆమోదించాల్సి ఉంది. ఇలా నినాదాలు, ఆందోళన చేయడంతో భారతీయ క్రీడాకారులకు అన్యాయం చేసినవాళ్లమవుతాం"అని ఆయన వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు, క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ సైతం ఇదే తరహాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. ఈ నినాదాల హోరు మధ్యే ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కస్టమ్స్ సుంకాలకు సంబంధించిన తీర్మానాన్ని చేశారు. ఈ తీర్మానం సభ మూజువాణి ఓటుతో ఆమోదం పొందింది. "వర్షాకాల సమావేశాలు జూలై 21వ తేదీన మొదలైనప్పటి నుంచీ మీరు సభ జరక్కుండా ఆటంకం కల్గిస్తున్నారు. ఇలా వరసగా గత మూడు వారాలుగా అవరోధాలు సృష్టిస్తున్నారు"అని జగదాంబికాపాల్ వ్యాఖ్యానించి సభను మంగళవారానికి వాయిదావేశారు. "తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేరుస్తున్నారన్న ఆశతో మిమ్మల్ని లక్షలాది మంది ఓటర్లు ఎన్నుకుని లోక్‌సభకు పంపించారు. మీరేమో ఇలా నినాదాలు చేస్తూ ముఖ్యమైన బిల్లులు చర్చకు రాకుండా, సభామోదం పొందకుండా అడ్డుకుంటున్నారు. సభా గౌరవాన్ని మీరంతా కించపరుస్తున్నారు"అని ఓం బిర్లా సైతం వ్యాఖ్యానించడం తెల్సిందే.

**సోరెన్ మరణంతో రాజ్యసభ వాయిదా**

రాజ్యసభ సభ్యుడు, మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణానికి సంతాప సూచికగా రాజ్యసభలో ఎలాంటి అంశాలను చర్చకు స్వీకరించలేదు. బిల్లులనూ ప్రవేశపెట్టలేదు. రాజ్యసభ సోమవారం ఉదయం ప్రారంభంకాగానే సోరెన్ మరణ వార్త, సంతాప సందేశాన్ని సభ డెప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సభ్యులందరికీ చదివి వినిపించారు. "గిరిజనుల హక్కుల కోసం అవిశ్రాంతంగా సోరెన్ పోరాడారు"అని సోరెన్‌ను హరివంశ్ గుర్తుచేసుకున్నారు. ఆయన మృతికి గౌరవ సూచికగా సభలో ఎలాంటి చర్చను డెప్యూటీ ఛైర్మన్ అనుమతించలేదు. సభను మంగళవారానికి వాయిదావేశారు. 2020 జూన్‌లో సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. అప్పటి నుంచి సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్నారు.

## తీవ్ర చిక్కుల్లో అనిల్ అంబానీ

రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీని కష్టాలు వెంటాడుతున్నాయి. మనీలాండరింగ్ కేసులో ఆయనపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. తాజాగా ఈ కేసులో పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది. లోన్ ఫ్రాడ్ కేసుకు సంబధించి పలు వివరాలు కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిలో వీటిల్లో పబ్లిక్ సెక్టార్‌తోపాటు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అనిల్ అంబానీ కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు బ్యాంక్ అధికారులను కూడా ఈడీ ప్రశ్నించే అవకాశం ఉంది. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్, రికవరీ చర్యలను అడగనున్నట్లు తెలుస్తోంది. కాగా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో ఇటీవల అనిల్ అంబానీకి నోటీసులు ఇవ్వగా తాజాగా మరో ఆరుగురికి కూడా నోటీసులు కూడా ఇచ్చింది. గత వారం రూ.3,000 కోట్ల మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్‌ను ఈడీ అరెస్టు చేసింది.

## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..



2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది. ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈక ఆలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు. ఈ-ఇన్వాయిస్ ద్వారా డిజిటలైజేషన్, జీఎస్టీ రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడుతాయని చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సవరించిన అంచనాలతో (%=జు%) పోలిస్తే వాస్తవ నికర కేంద్ర జీఎస్టీ వసూళ్లపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు సవరించిన అంచనాలలో 96.7 శాతమని చౌదరి అన్నారు. నికర సీజీఎస్టీలో సీజీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ, పరిహార సెస్ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1శాతం.

# మానవతావాది మండలి వెంకట కృష్ణారావు

తెలుగు ప్రజల మధ్య నిస్వార్థత, నిష్కల్మషత, నిబద్ధత అనే మూడింటి సమ్మేళనంగా వెలిగిన మహా వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు. రాజకీయ నాయకుడిగా, సాంస్కృతిక చైతన్యంగా, భాషా సేవకుడిగా, మానవతా దృక్పథంతో జీవించిన వ్యక్తిత్వం అత్యంత విలక్షణమైనది. కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలంలోని మోదుమూడి గ్రామంలో 1926 ఆగస్టు 4న జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సత్యం, ధర్మం, విద్య, సేవ అనే గుణాల ప్రభావంతో నిర్మాణమైన కుటుంబంలో పెరిగారు. తండ్రి మండలి వెంకట సుబ్బయ్య గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేయడం వల్ల విద్యతోపాటు సేవా భావన పట్ల గాఢమైన అభిరుచి పెరిగింది. గ్రామీణ వాతావరణంలో బాల్యం గడిపిన ఆయన చిన్నతనంలోనే తెలుగు భాషపై, సాహిత్యంపై, నాటక కళలపై మక్కువ పెంచుకున్నారు. ప్రాథమిక విద్య తరువాత గుంటూరులో ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో బి.ఎ. ఆనర్స్ (తెలుగు)లో పట్టా సాధించారు. విద్యార్థి దశ నుంచే ఆచరణాత్మక భావజాలంతో సాహిత్య విమర్శ, నాటకరంగం, ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితుడయ్యారు. స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ రంగంలో అడుగుపెట్టి యువ నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన పదవుల కోసం కాక, ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని ఆ రాజకీయాన్ని ఓ మార్గంగా మార్చుకున్నారు. 1962, 1967, 1972, 1978 సంవత్సరాలలో వరుసగా నాలుగు సార్లు అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవడం ఆయన ప్రజాదరణకు నిదర్శనం. నిస్వార్థ నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న అపారమైన అభిమానంతో ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విలక్షణంగా నిలిచారు. 1972 నుండి 1978 వరకు విద్యా మరియు సాంస్కృతిక శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగుపర్చేలా, విద్యా నిధులను పెంచేలా, బోధనా విధానాల్లో మార్పులు చేయడంలో ఆయన గొప్ప శ్రమ చేశారు. గురుకుల విద్యాలయాల స్థాపన, అనాథ బాలబాలికల వసతి గృహాల ఏర్పాటుకు కృషి చేశారు. అంతేకాకుండా పాఠ్య పుస్తకాల్లో తెలుగు మాధుర్యాన్ని పటిష్ఠంగా నిలిపే దిశగా వ్యవస్థాపక చర్యలు చేపట్టారు. సాంస్కృతిక శాఖా మంత్రిగా ఆయన చేసిన సేవలు తెలుగు భాషా సంస్కృతికి చిరస్థాయిగా నిలిచేలా చేశాయి. తెలుగు నిఘంటువుల రూపకల్పనకు ప్రభుత్వం స్థాయిలో ప్రోత్సాహం కల్పించారు. పాఠశాలలలో తెలుగు అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు, నాటక కళల ప్రోత్సాహానికి నిధుల కేటాయింపు వంటి చర్యలు ఆయన కృషిలో భాగం. తెలుగు భాషాభిమానిగా ఆయన చూపిన



తపన అసాధారణమైనది. 1975లో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలను విజ్ఞాన, సాంస్కృతిక మహా కార్యక్రమంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదే. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులను ఏకతాటిపైకి తెచ్చిన ఈ మహాసభల అనంతరం స్థాపించబడిన అంతర్జాతీయ తెలుగు కేంద్రానికి ఆయన వ్యవస్థాపక అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం స్థాయిలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆయన దూరదృష్టికి ప్రతీకగా నిలిచింది. ఆయన స్థాపించిన "జగతి" అనే సంస్థ వేదికగా నాటక రంగానికి అపూర్వ సేవలు అందించారు. ఈ వేదికపై ప్రతిభావంతులైన కళాకారులను ప్రోత్సహిస్తూ అనేక నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కళ అంటే కేవలం వినోదమేగాక, విలువల బోధనా మాధ్యమమన్న అవగాహనతో ఆయన కళారూపాలను ఎంపిక చేసుకున్నారు. వ్యక్తిగతంగా ఆయన నాటక రచయితగా, ప్రదర్శకునిగా ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించారు. సాహిత్యంపై ఆయనకు ఉన్న అవగాహన, భాషాపట్ల ఉన్న ప్రేమ ఆయన రచనల్లో స్పష్టంగా ప్రతిఫలించాయి. "సాహిత్యసేవ", "మాజీమంత్రి ఆత్మకథ" వంటి రచనలు ఆయన అనుభవాల సంకలనం మాత్రమే కాదు, తెలుగు సమాజానికి ఓ దర్పణం. మహా భారతంపై ఆయనకు ఉన్న లోతైన అధ్యయనం ద్వారా ప్రజలకు నైతిక విలువలు బోధించే కార్యక్రమాలు చేపట్టడం మరో విశిష్టత. దేశంలోని అనేక ప్రాంతాల్లో మహాభారతంలోని ధర్మ సిద్ధాంతాలపై ప్రసంగాలు చేశారు. ఆయన ప్రవచనాలలో భాషా మాధుర్యం తోపాటు ప్రజల హృదయాలకు హత్తుకునే శక్తి ఉండేది. అవనిగడ్డ నియోజక వర్గానికి ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చెరిగిపోని గుర్తులుగా నిలిచాయి. విద్యా, నీటి పారుదల, రహదారులు, మత్స్యకారుల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో ప్రణాళికా బద్ధంగా పని చేసారు. 1977లో దివి సీమను కుదిపేసిన చాపడిపోటు తుపాను సందర్భంగా సహాయ చర్యలను సమన్వయ పరచడంలో ఆయన పాత్ర అపూర్వమైనది. శాసనసభ లోనే కాక, సహాయక కేంద్రాల్లో, బాధిత ప్రాంతాల్లో ప్రత్యక్షంగా పాల్గొని ఆయన చేసిన సహాయ చర్యలు వేలాది ప్రజల జీవితాలను ప్రభావితం చేశాయి. విపత్తు సమయంలో అధికార వ్యవస్థతో సమన్వయం, ప్రజలలో నమ్మకం, రాజకీయ పార్టీలకు అతీతంగా స్పందించడం ఆయన సేవా ధర్మానికి పరాకాష్ట.ఆయన సేవలకు గుర్తుగా దివి సీమను మెరుగు పరిచే పులిగడ్డ – పెనుమూడి వంతెనకు ఆయన పేరు పెట్టడమే కాక, భవదేవర పల్లిలో "మండలి వెంకట కృష్ణారావు ఫిషరీస్ పాలిటెక్నిక్" స్థాపన ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగును నింపారు. ఆయన కుమారుడు మండలి బుద్ధప్రసాద్ కూడా తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ, గాంధేయ వాదంతో కూడిన రాజకీయ జీవితం గడిపారు. 1997 అక్టోబర్ 27న ఆయన పరమ పదించారు. కానీ ఆయన ఆశయాలు, కార్య పద్ధతులు, విలువలు నేటికీ ప్రజల మనసుల్లో స్పష్టంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం సంక్షిప్తంగా చెప్పదగినదేమీ కాదు. అది ఒక చరిత్ర, అది ఒక విద్యా పాఠం, అది ఒక సాంస్కృతిక సంజీవని. మండలి వెంకట కృష్ణారావు మనకు చూపిన మార్గం ు ప్రజాసేవ పట్ల అంకిత భావం, భాషపట్ల అభిమానం, సమాజం పట్ల నిబద్ధత కలిగిన జీవన రీతికి ప్రతినిధి. ఆయన ఆదర్శ జీవితం తెలుగుజాతికి ఒక విలువైన పాఠశాల. ఈ రోజుల్లో సార్ధకమైన నాయకత్వం కోసం ఎదురు చూస్తున్న సమాజానికి ఆయన జీవితం ఒక పుట కథ కాదు ు ఒక చరిత్ర గ్రంథం. భావి తరాలకు సందేశం, మార్గదర్శకం.

## సంపాదకీయం

# మరో మైలురాయి చేరిన ఇస్రో

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. 2025 జూలై 30 బుధవారం సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండవ లాంచ్ ప్యాడ్ నుండి జీఎస్ఎల్‌వీ –ఎఫ్16 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈ మిషన్ కేవలం భారతదేశ అంతరిక్ష శక్తిని చాటి చెప్పడమే కాకుండా ప్రపంచ శాస్త్రవేత్తల మధ్య సహకారానికి నిదర్శనం. సుమారు 1.5 బిలియన్ అమెరికన్ డాలర్ల అంచనా వ్యయంతో కూడిన ఈ భారీ అంతరిక్ష మిషన్ నాసా, ఇస్రో సంయుక్తంగా పనిచేయడం ద్వారా ఆర్థిక భారాన్ని, సాంకేతిక నష్టాలను పంచుకోవడానికి వీలు కల్పించింది. ఈ రాకెట్ 51.7 మీటర్ల ఎత్తు, సుమారు 420 టన్నుల బరువు కలిగి ఉంది. ఇస్రో చేపట్టిన 18వ జీఎస్ఎల్‌వీ రాకెట్ ప్రయోగం. పైగా ఇస్రో సొంత క్రయోజెనిక్ ఇంజిన్‌ను ఉపయోగించి చేసిన 12వ ప్రయోగం. సాధారణంగా భూమికి అత్యంత ఎత్తులో ఉండే కక్ష్యలలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టడానికి ఉపయోగించే ఈ రాకెట్‌ను ఈ సారి సూర్య సమకాలిక ధ్రువ కక్ష్యలోకి పంపడం ద్వారా ఇస్రో తన సాంకేతిక సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ఇది ఏ రకమైన మిషన్లకైనా రాకెట్లను ఉపయోగించగల ఇస్రో నైపు ణ్యాన్ని తెలియజేస్తుంది. మూడు దశల ఈ రాకెట్ మొదటి దశ ఘన ఇంధనంతో, రెండవ దశ ద్రవ ఇంధనంతో, మూడవ దశ అధునాతన క్రయోజెనిక్ ఇంజిన్‌తో పనిచేసింది. గతంలో అనేక దేశాలు ఈ సాంకేతికతను భారతదేశంతో పంచుకోవడానికి నిరాకరించాయి. ఈ ఉపగ్రహం సాధారణ ఉపగ్రహంలా కాకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా రెండు వేర్వేరు పౌనఃపున్యాలను (ఎల్–బ్యాండ్, ఎస్–బ్యాండ్) ఉపయోగించే రాడార్ వ్యవస్థను కలిగి ఉంది. ఈ రెండు పౌనఃపున్యాల వలన 'నిసార్' మేఘాలను కూడా ఛేదించి పగలు, రాత్రి తేడా లేకుండా భూమిపై, మంచుపై ఉన్న ప్రాంతాలను చాలా స్పష్టంగా చిత్రీకరించగలదు. ఈ మిషన్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది. ప్రకృతి వైపరీత్యాలపై విలువైన సమాచారాన్ని అందిస్తుంది. హిమాలయ పర్వతాలలో హిమానీ నదాలు, మంచు పలకల ఆరోగ్యంపై, నీటి లభ్యతను అంచనా వేయడానికి, హిమానీ నద సరస్సుల నుండి వచ్చే వరదలను అంచనా వేయడానికి సహాయపడుతుంది. అడవుల ఆరోగ్యం, వృక్షజాలం, కార్బన్ నిల్వలు, భూమిపై పచ్చదనాన్ని పర్యవేక్షించి వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఈ సమాచారాన్ని అందించి ప్రపంచ వ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన ప్రయత్నాలను మెరుగు పరుస్తుంది. ఈ మిషన్, అంతరిక్షంలో అంతర్జాతీయ సహకారానికి బలమైన చిహ్నం. ప్రపంచంలోని రెండు ప్రముఖ అంతరిక్ష సంస్థలు ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ఎలా కలిసి వచ్చాయో ఇది చూపిస్తుంది. పైగా ప్రపంచ అంతరిక్ష రంగంలో భారతదేశ స్థానాన్ని నమ్మకమైన, సమర్థవంతమైన భాగస్వామిగా బలపరుస్తుంది. గగన్‌యాన్ మానవ అంతరిక్ష ప్రయాణ కార్య క్రమం, భారతీయ అంతరిక్ష కేంద్రం అభివృద్ధి వంటి భవి ష్యత్ ప్రతిష్టాత్మక మిషన్లకు మార్గం సుగమం చేస్తుంది. నిసార్ ఉత్పత్తి చేసే డేటా ఉచితంగా అందుబాటులో ఉంటుంది. దీని ప్రయోజనాలు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ప్రభు త్వాలు, విపత్తు నిర్వహణ సంస్థలచే పొందబడతాయి. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో 'నిసార్' వంటి మిషన్లు కేవలం శాస్త్రీయ విజయాలు మాత్రమే కాకుండా విధాన నిర్ణయాలు, ప్రమాద అంచనా, ప్రపంచ స్థిరత్వాన్ని పెంపొందించడానికి అనివార్యమైన సాధనాలు..?ఈ మిషన్ విజయవంతం కావడం భారతదేశానికి ఎంతో గర్వించదగిన క్షణం!

# కవితకు జీవశైలి ఇచ్చిన వడ్డేపల్లి

తెలుగు భాషా సాహిత్యంలో గేయ సాహిత్యానికి విలక్షణ శైలి, హృదయాన్ని తాకే భావ వృద్ధి, సంగీతానికి తగిన పద సౌందర్యాన్ని అందించిన అరుదైన రచయిత వడ్డేపల్లి కృష్ణ (ఆగస్టు 5, 1948 – సెప్టెంబర్ 6, 2024). లలిత గీతాల నుంచి భక్తి గీతాల వరకు, జానపద గేయాల నుంచి చలనచిత్ర పాటల దాకా అన్ని రంగాలలో తనదైన ముద్ర వేసిన వారు. ఆయన రచనలు వినిపించడమే కాదు, హృదయాన్ని పరవశింప జేసే శక్తిని కలిగి ఉన్నాయి. 1948 ఆగస్టు 5న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఒక చేనేత కుటుంబంలో జన్మించిన వడ్డేపల్లి కృష్ణ గారికి చిన్ననాటి నుంచి సాహిత్యం, సంగీతంపై మక్కువ ఉండేది. తల్లిదండ్రులు లక్ష్మమ్మ, లింగయ్యల అనుసంధానంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే కవిత్వానికి ఆకర్షితులయ్యారు. సినారె ప్రభావం స్పష్టంగా కనిపించే ఆయన పదబంధాలు, భావవ్యక్తీకరణ నైపుణ్యం కాలక్రమేణా గేయసాహిత్యానికి సజీవ ముద్రగా మారాయి. 1968లో "స్రవంతి", "కృష్ణా పత్రిక"లలో పద్యాలు, గేయాలు ప్రచురితమవడం ద్వారా ఆయన రచనా జీవితం మొదలైంది. 'కవికల్యాణం', 'గడ్డిపువ్వు', 'గాంధీ', 'మూడుపూలు ఆరుకాయలు', 'సంక్రాంతి లక్ష్మి', 'స్వదేశీయం', 'వివేకానంద విజయం', 'ఆమ్రపాలి', 'బతుకమ్మ', 'జయజయహే తెలంగాణ', 'రమణీయ రామప్ప' వంటి అనేక సంగీత నృత్యరూపకాలు వ్రాసిన ఆయన, జాతీయ, ప్రాంతీయ నేపథ్యాలను భావప్రధానంగా మలచగల గుణాన్ని కలిగి ఉన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రసారమైన ఆయన లలిత గీతాలు సామాన్య శ్రోతల నుండి సాహిత్య ప్రియుల దాకా విశేష ఆదరణ పొందాయి. "ఎందుకో ఈ కళ్లలో", "వచ్చే సాయంకాలం మౌనమే పలుకేలా", "తల్లి నీ చూపే దేవుడయ్యేను" వంటి పాటలు శ్రోతల మధుర జ్ఞాపకాల్లో నిలిచి పోయాయి. 'చిత్రాలకు గీతాలు రచించిన ఆయన, చలన చిత్ర గేయ సాహిత్యంలో సాహిత్య విలువను నిలబెట్ట




గలిగిన అరుదైన రచయితగా గుర్తింపు పొందారు. ఆయన టెలివిజన్ సీరియల్స్ కూడా రూపొందించారు, వాటిలో "భక్త కవి పోతన", "భారతీయ సంస్కృతీ శిఖరాలు" ముఖ్యమైనవి. "గోభాగ్యం" లఘు చిత్రానికి జాతీయ స్థాయిలో స్పెషల్ జ్యూరీ అవార్డు కూడా అందుకున్నారు. అవగాహనతో కూడిన పద వినియోగం, శ్రావ్యమైన పద బలంతో కూడిన రచనలు ఆయన శైలికి ప్రధానంగా నిలిచాయి. ఆయన భక్తి గీతాలు ఆలయాల్లో, భజనల్లో ప్రతిరోజూ వినిపించేవే. ఆయన రచనలు కేవలం వినోదం గానీ, ఆధ్యాత్మిక అనుభూతికే పరిమితం కాకుండా, భావ వ్యక్తీకరణకు, తాత్వికతకు ఆవిష్కారంగా నిలిచాయి.

సంగీతం, పద సౌందర్యం రెండింటికీ సమాన ప్రాముఖ్యత ఇస్తూ రచించగల శక్తి ఆయనకు ప్రత్యేకత నిచ్చింది. సాహిత్య సేవలకు గుర్తింపుగా ఆయనకు 'నంది అవార్డు', 'తెలుగు యూనివర్శిటీ గౌరవ సత్కారం', సినారె అవార్డు, మల్లాది' స్మారక పురస్కారం, దాశరథి మెమోరియల్ అవార్డు, ఆత్రేయ అవార్డు, వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ పురస్కారం, రవీంద్రభారతి' లో గవర్నర్ సమక్షంలో అక్కినేని నాగేశ్వరరావుచే కవి సత్కారం వంటి అనేక పురస్కారాలు లభించాయి. ఆయనకు "గేయ కిరీటి", "లలితశ్రీ", "కవన ప్రజ్ఞ" వంటి బిరుదులు లభించాయి. నంది అవార్డ్స్ కమిటీ చైర్మన్‌గా, ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జ్యూరీ సభ్యునిగా, "పాడుతా తీయగా" లాంటి కార్యక్రమాల జడ్జిగా కూడా ఆయన సేవలు అందించారు. వెయ్యికి పైగా లలిత గీతాలను రచించిన ఆయన, "కరీంనగర్ క్షేత్రాలు" అనే ఆడియో సీడీ ద్వారా భక్తి పరంగా ప్రాంతీయ క్షేత్రాలకు విశిష్టతను చాటారు. "వెలుగచ్చింది" అనే నాటకంలో తెలంగాణ భాష, యాస పట్ల ఆయనకు ఉన్న మక్కువను చాటి చెప్పారు. తెలంగాణ భూమికి సంగీతార్పణంగా "జయజయహే తెలంగాణ" అనే నృత్యరూపకం ద్వారా తన చారిత్రక భావనను ప్రతిబింబించారు.ఆఖరి దశలో అనారోగ్యంతో బాధ పడుతున్న కృష్ణ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 సెప్టెంబరు 6న మరణించారు. ఆయన మరణం తెలుగు గేయ సాహిత్య ప్రపంచానికి తీరని లోటు. కానీ ఆయన రచనలు, గీతాలు, పదాల సుగంధం పుస్తకాలుగా, ఆల్బములుగా, జ్ఞాపకాలుగా జీవించి ఉంటాయి. వడ్డేపల్లి కృష్ణ ఒక గేయ రచయితగా మాత్రమే కాక, భావ వేధనకు నిలయమైన కవిగా, సమాజ స్పందనలకు ప్రతిరూపమైన సృజన కర్తగా, సంగీతానికి సాహిత్య గంభీరతను నూరిన ప్రకాశమయమైన ప్రతిభావంతుడిగా నిలిచి పోతారు. ఆయన రచనలన్నీ భావితరాలకు శ్రావ్యమైన ఆదర్శంగా నిలవడం ఖాయం.

# పీఎం ప్రణయ్ పునరుజ్జీవం ఇచ్చేనా?

వ్యవసాయ భూములలో జీవ శక్తి తగ్గిపోతోంది, మట్టిలోని సూక్ష్మ జీవుల ఉనికి క్రమంగా క్షీణిస్తోంది, ఎరువుల ఖర్చులు రైతుకి భారం అవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రకృతికి అనుకూలమైన వ్యవసాయానికి అవసరం పెరిగింది. గత కొంతకాలంగా దేశవ్యాప్తంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. దీని వల్ల పంటల్లో తాత్కాలికంగా దిగుబడి పెరిగినప్పటికీ, మట్టిలో జీవశక్తి తగ్గిపోతోంది. దీర్ఘకాలంగా ఇది మానవ ఆరోగ్యం పైనా ప్రభావం చూపిస్తోంది. అందుకే ప్రత్యామ్నాయ ఎరు వుల వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఏర్పడింది. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఓ కీలకమైన నిర్ణయమే... ప్రధానమంత్రి ప్రాణమ్ పథకం. 2023 జూన్ 28న కేంద్ర వ్యవసాయ శాఖ ఈ పథకాన్ని ప్రారంభించింది. ముఖ్యంగా ఈ పథకం మూడు ప్రధాన లక్ష్యాలపై దృష్టిపెడుతోంది. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు సేంద్రియ, జీవ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ఈ పథకంలో ముఖ్యమైన అంశం ఇన్‌సెంటివ్ మెకానిజం. అంటే ఏ రాష్ట్రం రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే, ఆ రాష్ట్రానికి కేంద్రం ఆదా అయిన సబ్సిడీలో 50% మళ్లీ గ్రాంట్‌గా ఇస్తుంది. అందులో 70% జీవన ఎరువులు మౌలిక సదుపాయాల అభివృద్ధికి, 30% అవగాహన కార్యక్రమాలు, రైతుల శిక్షణకు వినియోగిం చవచ్చు. అంటే దీని ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహం, రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం, ప్రకృతికి రక్షణ అన్నీ సాధ్యపడతాయి. 2024 ఆగస్టు 9 నాటికి అన్ని రాష్ట్రాలు ప్రాణమ్ పథకంలో చేరాయి. గోభర్ధన్ యూనిట్ల నుండి వచ్చే సేంద్రియ ఎరువులకు రూ.1500 టన్నుకు ప్రోత్సాహకం. 2023లో రూ.1451.84 కోట్లు మార్కెట్ అభివృద్ధి సహాయంగా కేటా యించబడ్డాయి. యూరియా గోల్డ్ (సల్ఫర్ కోటెడ్ యూరి యా) లాంటి ఉత్పత్తులు నేల పోషక లోపాలు తీర్చే లక్ష్యంతో తీసుకువచ్చారు. కానీ పథకం విజయవంతం కావాలంటే కొన్ని ప్రశ్నలు ఎదురవుతాయి. అన్ని రాష్ట్రాలు వాస్తవంగా ఎరువుల వినియోగం తగ్గించ గలవా? బయో ఎరువుల సరఫరా, నాణ్యతపై రైతులకు నమ్మ కం ఏర్పడిందా? అంతర్జాతీయ ఎరువుల దిగుమతులపై ఆధా రాన్ని దేశీయంగా తగ్గించగలమా? ఈ అంశాలపై స్పష్టమైన కార్యాచరణ లేకుంటే, ఎంత మంచి పథకం అయినా ఆశిం చిన ఫలితాలు ఇవ్వకపోవచ్చు. పునరుత్పాదక వ్యవసాయం అనేది ఫలిత–ఆధారిత ఆహార ఉత్పత్తి వ్యవస్థ, ఇది నేల ఆరోగ్యాన్ని పెంపొందించి వాతావరణం, నీటి వనరులతో పాటు జీవవైవిధ్యాన్ని రక్షిస్తుంది. పొలాల ఉత్పాదకతను లాభదాయకతను పెంచుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీ భారం 2022–23 ఆర్థిక సంవత్సరానికి సుమారు ?2.25 లక్షల కోట్లు ఉండటం గమనించదగ్గ విషయం, ఇది 2021–22 ఆర్థిక సంవత్సరం (?1.62 లక్షల కోట్లు) కంటే 39 శాతం ఎక్కువ. 2012–13 నుండి 2021–22 వరకు నత్రజని ఎరువుల వినియోగం, ముఖ్యంగా యూరియా వినియోగం తగ్గలేదని చూపిస్తుంది. అయితే, సబ్సిడీ బిల్లు గణనీయంగా పెరిగింది. కాబట్టి, ప్రాణమ్‌ను ప్రోత్సహించడం వల్ల ప్రభుత్వం సబ్సిడీ బిల్లులను, ఆర్థిక లోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రసాయన ఎరువులపై సబ్సిడీలను క్రమంగా తొలగించడం ప్రత్యామ్నాయ లేదా బయో–ఎరువుల స్వీకరణను ప్రేరేపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి, రైతులకు ప్రత్యక్ష లాభం కనబడేలా వినియోగం, అవగాహన పెరగాలి. రైతు శిక్షణ కేంద్రాలు, డెమో ప్రాజె క్టులు ఏర్పడాలి. ఐ.ఎఫ్.ఎం.ఎస్, ఈ.ఎఫ్.ఎం.ఎస్ వంటి డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు సమర్థవంతంగా అమలు కావాలి. రైతు సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యూని వర్సిటీలను భాగస్వాములుగా మార్చాలి. ఈ పథకం సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పునరుజ్జీవానికి ఊపిరినిస్తుం ది. ఇది ఎరువులపై ఆధారపడే వ్యవసాయం నుంచి స్వయం సమృద్ధ వ్యవస్థల వైపు భారత వ్యవసాయం అడుగులు వేయడానికి అవకాశంగా మారాలి. ఇది కేవలం ఒక పథకం మాత్రమే కాదు ప్రకృతితో మానవుడి పునఃసంబంధానికి సంకేతం. దీని వలన రైతుకు మేలు జరుగుతుంది, భవిష్యత్తు తరాలకి ఆరోగ్యం లభిస్తుంది. మట్టిలో జీవం వుంటేనే మానవాళికి జీవితం ఉంటుందనే వాస్తవాన్ని విస్మరించవద్దు.

# శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గడపకు అందించాలి

-మునుగోడు నియోజకవర్గానికి 70 ఎమ్ ఎల్ డి అవసరం..
-ఎస్.లింగోటం నుండి 70 ఎమ్ ఎల్ డి తీసుకునేలా ప్రణాళిక....
-ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ, పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండండి...
-టైం పాస్ చేసే అధికారులు ఉండొద్దు...
-ప్రతినెల తాగునీటి సరఫరా పైన సమీక్ష నిర్వహిస్తా...
-చౌటుప్పల్ లో జనాభాకు అనుగుణంగా మిషన్ భగీరథ నీళ్లు సరిపోటం లేదు..
-మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చౌటుప్పల్.ఆగస్టు 4. ప్రభాత సూర్య :** మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు శుద్ధి చేసిన తాగునీటిని అందించాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మిషన్ భగీరథ అధికారుల తో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... నియోజకవర్గానికి సరిపడా శుద్ధిచేసిన త్రాగునీరు అందించాలంటే లింగోటం నుండి 70 ఎంఎల్డి నీటిని తీసుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం లింగోటం వద్ద 70 ఎం ఎల్ డి నీరు లభిస్తున్నప్పటికీ దేవరకొండ నియోజకవర్గం కూడా ఇక్కడినుండే తాగునీటి సరఫరా అవుతుందని అయితే దేవరకొండ నియోజకవర్గానికి ప్రత్యేకంగా 50 ఎం ఎల్ డి నీటిని అందించే విధంగా నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మిస్తేనే ఇది సాధ్యమవుతుందన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రభుత్వ లెక్కల కంటే అత్యధికంగా జనాభా నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీరు సరిపోవడం లేదన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, నారాయణపూర్ మండలాలకు ప్రతిరోజు సరిపడా శుద్ధి చేసిన తాగునీటి అందించాలంటే లింగోటం నుండి 70 ఎం ఎల్ డి నీటిని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కాంటురు రేఖల ప్రకారం లింగోటం నుండి అందించడం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేదని అన్నారు.గ్రామాలలో శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీరు అందించాల్సిన బాధ్యత మిషన్ భగీరథ అధికారులపైనే ఉందని. బోర్ వాటర్, మిషన్ భగీరథ వాటర్ వేర్వేరు పైపులైన్ల ద్వారా అందించాలన్నారు. గ్రామాలలో నీటి సరఫరా ఎలా ఉంది, మిషన్ భగీరథ నీటికి ప్రత్యేకమైన వాటర్ ట్యాంకులు ఉన్నాయా లేవా, మిషన్ భగీరథ నీరు ప్రతి నివాసానికి పంపిణీ చేసే విధంగా ప్రపోజెన్సు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నీరే మనిషికి జీవనాధారం అని,శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల ప్రజలు 90% రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి మనిషి తక్కువ తిని ఎక్కువ నీరు తాగితేనే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఎక్కువ నీరు తాగాలంటే మిషన్ అధికారులు బాగా పనిచేయాలని చురకలు అంటించారు. ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ,పని పట్ల నిబద్ధత ఉన్న అధికారులే ఇక్కడ ఉండాలని టైంపాస్ చేసే అధికారులు ఇక్కడ ఉండొద్దని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన గురుతర బాధ్యతలు మిషన్ భగీరథ అధికారులు ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,మిషన్ భగీరథ నీటి సరఫరా పై ఇప్పటినుండి ప్రతి నెల సమీక్ష నిర్వహిస్తామని అధికారులకు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో భువనగిరి ఈ.ఈ కరుణాకరన్, ఈఈ లక్ష్మీనారాయణ,ఈఈ శాంతి కుమారి,డిఈ లు దీన్ దయాల్, సంపత్ లు, ఏఈలు, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



**నల్గొండ ఆగస్టు 4 ప్రభాత సూర్య** సోమవారం పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర క్లియర్ విజన్ కంటి పరీక్షల క్లినికల్ ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. కంప్యూటర్ తో ఉచిత కంటి పరీక్షలు చేయడం ద్వారా సమస్య ఏమిటో స్పష్టంగా తెలుస్తుంది అన్నారు ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఐస్ కన్సల్టెన్సీ అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు

## స్కంద లైఫ్ లైన్ హాస్పిటల్ ప్రారంభం



**నల్గొండ జూలై 4 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని సరోజినీ కంటి హాస్పటల్ ప్రక్కన బొట్టుగూడ లో సోమవారం డాక్టర్ కోతమాసు సోమబాబు ఫిజీషియన్ క్రిటికల్ కేర్ విభాగం ప్రారంభించి మాట్లాడారు. పట్టణ మరియు పరిసర ప్రాంత సౌకర్యార్థం 50 పడకలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్ లామినార్ థియేటర్ ఐసీయూ సపోర్ట్ దయాలసిస్ విభాగం మరియు అన్ని రకాల ఎమర్జెన్సీ సేవలు చేయబడును తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్స్, హాస్పటల్ సిబ్బంది, మార్కెటింగ్ రిప్రజెంటేటివ్ సింగం శివకుమార్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి.



**మర్రిగూడ(ప్రభాత సూర్య)** మండలంలోని అజ్జిలాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ దండేకార్ అనసూర్య అంజయ్యల మనవడి పుట్టినరోజుకు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. మాల్ లోని ఎస్వీఆర్ గార్డెన్ లో బాలుడితో కేక్ కట్ చేయించి ఆశీర్వదించారు. అనంతరం స్థానిక పార్టీ నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
ఇందిరా భవన్ గా నామకరణం.



**నల్గొండ ఆగస్టు 4 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఇందిరా భవన్ గా నామకరణం. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిది- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఫోన్ ద్వారా మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. 5 బెడ్ రూములు, వీడియో కానరేన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదనాతన సౌకర్యాలతో నల్గొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లా కు ఇందిరా భవన్ అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు. పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని ,రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి ఇందిర భవన్ అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లాలో అభివ ృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని,వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు. నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా , బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళ్తున్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు

# చౌటుప్పల క్లాత్ రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా కర్నాటి శ్యాం ప్రసాద్,
ఉపాధ్యక్షులుగా పులిపాటి చిరంజీవి



**చౌటుప్పల్.ఆగస్టు 4. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకాన్ని ఎన్నుకున్నారు. సోమవారం మత్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద చౌటుప్పల క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లా చంద్రయ్య అధ్యక్షతన నూతన కమిటీ అధ్యక్షులుగా కర్నాటి శ్యాంప్రసాద్, కార్యదర్శిగా సుంక్కి గణేష్, కోశాధికారిగా మసరం యాదగిరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ. చౌటుప్పల్ లో కరోనా తరువాత వ్యాపారంలో సమతుల్యత లోపించి చిరు వ్యాపారులు వ్యాపారం చేయలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. చేనేత, క్లాత్ అండ్ రెడీమేడ్ వస్త్రాలపై ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి జిఎస్టిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ లోని వస్త్ర వ్యాపారుడు ఎదురుకుంటున్న సమస్యలపై అడగడానికి ముందుంటానని అన్నారు. వస్త్ర వ్యాపారులు ఎంతో నమ్మకం తోటి తనను అధ్యక్షునిగా ఎందుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులతోపాటు నూతన ఉపాధ్యక్షులుగా పులిపాటి చిరంజీవి, సహాయ కార్యదర్శిగా పున్న రామక ృష?, గౌరవ సభ్యులుగా బాష్పాల జగదీష్, గంజి రవి, రావుల ముత్యాలు, గౌరవ సలహాదారులుగా గోశిక స్వామి, తడక నరసింహ, పున్న సత్యనారాయణ, పిల్లల మరి అశోక్, జిల్లా బిక్షం, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వస్త్ర వ్యాపారులు, లగ్గోని శ్రీనివాస్, ఉప్పల లింగస్వామి, గోశిక కరుణాకర్, గోశిక పాండు, దేవులపల్లి గణేష్, జిల్లా శంకర్, పుట్ట బత్తిని రవి, లోక విషు?, దొంత మల్లేష్, ఇమ్మడి కిషోర్, ములుగు లక్ష్మయ్య, ఉబ్బు బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చౌటుప్పల్.ఆగస్టు 4. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సోమవారం చౌటుప్పల్ మండలం కేంద్రంలోని ఎస్ లింగోటం గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఇటుక, సిమెంట్, స్టీల్, ఇసుక ధరలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వీటి ధరలు కట్టడి చేసేందుకు తగిన చర్యలు ప్రభుత్వం వైపు నుండి చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ సందీప్ కుమార్, ఎంపీవో అంజి రెడ్డి, హౌసింగ్ డి ఈ నాగేశ్వర రావు, ఏఈ రజియుద్దీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



**చౌటుప్పల్. ఆగస్టు 4. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రం 9వ వార్డులోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలను సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి సందర్శించి వందరోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకి మొక్కలు పంపిణీ చేసారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటి వాటిని వ ృక్షాలుగా పెంచి పెద్ద చేయాలని దానిని బాధ్యతగా స్వీకరించాలని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి మొక్కను నాటారు. వార్డులోని కాలనీ వాసులకు మొక్కలను చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్ కుమార్ ,వార్డు ఆఫీసర్ మహేష్, ఎస్సై హనుమాన్ ప్రసాద్, ఈ ఈ రేణు కుమార్, ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, జవాన్ అంజయ్య పాల్గొన్నారు.

## పదవులు లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటా

మ ృతుని కుటుంబానికి హార్దిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల క ృషా?రెడ్డి సంస్థాన్



**నారాయణపురం, ఆగష్టు 04( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల సర్వేల్ గ్రామానికి చెందిన సిలివెరు లింగస్వామి ఇటీవలే అనారోగ్యంతో మ ృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలిచి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి పిల్లలను గురుకుల పాఠశాలలో చదివించే బాధ్యత స్వయాన తానే తీసుకుంటానని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాను అని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల క ృష? రెడ్డి. పదవులతో పని లేదు ప్రజా క్షేత్రంలో ఉండుకుంటు ప్రజలకు అన్ని విధాలుగా సేవ చెయ్యడమే తన అంతిమ లక్ష్యం అని సూచించారు దానితో పాటు ప్రభుత్వం నుండి మ ృతి చెందిన కుటుంబానికి వర్తించే పథకాలు అమలు పరిచే విధంగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు. కార్యక్రమంలో శ్రీరామోజు హరికుమార్, చలమల్ల యువసేన అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం బోయ నరసింహ, ఎల్లంకి నరేష్ గౌడ్, పగిళ్ల శ్రీను, సికలమెట్ల అనిల్, కాట శ్రీశైలం యాదవ్, చర్ల క ృష? ,సిలువేరు నవీన్, సిలువేరు శివ, సిలివేరు నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పరికరాల సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి

-చౌటుప్పల్ వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు



**చౌటుప్పల్.ఆగస్టు 4. ప్రభాత సూర్య:** రైతులకు వ్యవసాయ పరికరాలపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ వ్యవసాయ అధికారి ఎం.నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. వీటిలో 12 పవర్ స్ప్రేయర్, 77 బ్యాటరీ స్ప్రేయర్, 1 ఎరువులు వేసే యంత్రాలు, 4 రోటావే టర్స్,4 ట్రాక్టర్ తో నడిచే డిస్కహారో, కల్టివేటర్,కేజీ వీల్స్,1బండ్ ఫార్మర్, 1బ్రష్ కట్టర్, 1గడ్డి కట్టేయంత్రం, 1పవర్ టిల్లర్ వంటి యంత్ర పరికరాలు కావలసిన రైతులు దరఖాస్తుతో పాటు, భూమి పట్టాదారు పాస్ బుక్కు,ఆధార్ కార్డు జీరాక్సు కాఫీలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు కావలసిన రైతులు ట్రాక్టర్ ఆర్సీ, ఒక ఫోటోతో ఆగష్టు 05 వతేదీ నుండి 14 వరకు స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్ టీ రైతులకి 50 శాతం, ఓబీసీ లకు 40 శాతం సబ్సిడీ పై లభిస్తుందని తెలిపారు లక్షకు పైగా సబ్సిడీ ఉన్న యంత్రాలను రైతు సంఘాలకు మాత్రమే కేటాయించడం జరిగిందని, వ్యక్తిగత రైతులకు ఇవ్వబడవని సోమవారం పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటనలో తెలిపారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఫ్రెండిప్ డే వేడుకలు:



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 04( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో సోమవారం రోజున స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు నెలలో మొదటి ఆదివారం రోజున నిర్వహించే" ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని" విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వతహాగా తయారుచేసిన ఫ్రెండ్షిప్ బ్యాండ్ స్నేహ బంధానికి గుర్తుగా ఒకరికొకరు కట్టుకొని తమ స్నేహం చిరకాలం వర్థిల్లాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలుపుకున్నారు విద్యార్థులు స్నేహానికి సంబంధించిన పాటలను పాడి న ృత్యాలు ప్రదర్శించారు.స్నేహం యొక్క గొప్పతనం గురించి చక్కగా ఉపన్యసించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యున్నతమైన బంధం స్నేహబంధమేనని స్నేహానికి కుల, జాతి, మత, వర? భేదాలు, ధనికా పేద, ఆడ మగ బేధాభిప్రాయాలు లేనటువంటి కల్మషము లేని మనుషుల మనస్సుల కలయికని తెలియజేశారు. అదేవిధంగా ప్రపంచమంతా వసుధైక కుటుంబంగా స్నేహంగా కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి అనిల్ కుమార్ రెడ్డి ,ఏవో మురళి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కస్తూర్బా... పల్లె చదువుకి పటిష్ట నిలయం

**టీచర్లతోనే తల్లుల మాదిరి నిబద్ధత విద్యార్థుల్లో నూతన శక్తి యోగా, గేమ్స్, విలువల బోధనతో**
**సుస్థిర జీవనశైలికి శిక్షణ**
**..అధికారులు పలుమార్లు పర్యటించి పాఠశాలను మెచ్చుకున్నారు ... ప్రిన్సిపల్ నాగసత్య**

**గార్లదిన్నె, ఆగష్టు 04( ప్రభాత సూర్య ):** ప్రభుత్వ పాఠశాలలు వెనుకబడినవని అంటారు. కానీ గార్లదిన్నె లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం చూస్తే ఆ మాటే వెనక్కి తీసుకుంటారు. కార్పొరేట్ మాదిరి గానూ కాదు కార్పొరేట్ కి మార్గదర్శకంగా నిలిచే విధంగా విద్యాబోధన, నైతికత, వ్యక్తిత్వ వికాసం, అన్నింటిలోనూ ముందుంటు ప్రభుత్వం చేపట్టిన చదువే మార్గం అనే తత్వానికి జీవం పోస్తుంది. గార్లదిన్నె మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పేరు వినగానే ఇప్పుడు విద్యా రంగంలో విశ్వాసం కలుగుతుంది. ఆరవ తరగతినుండి ఇంటర్ వరకూ 280 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. కానీ ఇది కేవలం చదువుకునే స్థలం కాదు పూర్తి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే కేంద్రంగా మారింది. ఉదయం వ్యాయామం, యోగా, స ృజనాత్మక తరగతులు సాయంత్రం ఆటలు, పోటీలు ఈ పాఠశాలలో





చదువుతో పాటు శరీర సౌష్టవం, మనోధైర్యం, ఆచరణ పరంగా విలువలు నేర్పుతున్నారు. పదో తరగతి విద్యార్థినులు గత ఏదాది 85 శాతం ఉత్తీర?త సాధించడం పాఠశాలలో సాగుతున్న నాణ్యతను నిగూఢంగా తెలుపుతోంది. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు తల్లుల్లా, తోబుట్టువుల్లా మారి బోధన అందిస్తున్నారు. ప్రిన్సిపాల్ నాగ సత్య పర్యవేక్షణలో ప్రతి విద్యార్థిని నిషా?తురాలిగా తీర్చిదిద్దబడుతోంది. భోజనంలో ప్రభుత్వం సూచించిన మెనూను సమర్థవంతంగా అమలు చేస్తూ, మూడు పూటలా రుచికరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం అందిస్తున్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా ఎదిగేలా టీచర్లు కట్టుబాటుగా పని చేస్తున్నారు అన్ని ఆమె తెలిపారు. ఇంత శ్రమను చూసిన విద్యాశాఖ, రెవెన్యూ, పోలీస్, ఐసీడీఎస్ అధికారులు పాఠశాలను పర్యటించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ఆదర్శంగా నిలుస్తోంది అని మెచ్చుకున్నారు.

## కామన్ మ్యాన్ మాదిరిగా సీఎం... సీబీఎన్ 2.0

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పాలనా విధానంలోనే కాదు.. ప్రజలతో మమేకమయ్యే తీరు కూడా మారింది. నారా చంద్రబాబు నాయుడు ఏపీ సీఎం అప్పుడప్పుడు కామన్ మ్యాన్‌లానూ మారిపోతున్నారు. ఒకప్పటి చంద్రబాబుకు.. ఇప్పుడు కనిపిస్తున్న చంద్రబాబుకు చాలా తేడా ఉంది. ప్రజాసేవే అసలైన రాజకీయం అని నమ్మిన నాయకుడు.. ఆ ప్రజలతోనే మమేకమవుతున్నారు. జనంలో ఉంటున్నారు. జనంలా ఉంటున్నారు. చంద్రబాబు గతంలో సీఎంగా ఉన్నప్పుడు.. ఎక్కువగా పరిపాలనలోనే బిజీగా ఉండేవారు. ఆఫీసుకే పరిమితమయ్యేవారు. ఇప్పుడు ప్రజల మధ్యకే నేరుగా వెళ్తున్నారు. సీఎం అంటే సిన్సియర్‌గా పాలనపై దృష్టిపెట్టడమే కాదు.. అప్పుడప్పుడు సింపుల్‌గా ఇలా జనాలతో కనెక్ట్ అవడం కూడా అనే కొత్త ఒరవడికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. సింప్లిసిటీ అంటే ఏమిటో చూపించిన సీఎం.

**జూలై 2 వ తేదీ.. తూర్పుగోదావరి జిల్లా...**

రెండు కిలోమీటర్లమేర పోశిబాబును తన కారులో వెంటపెట్టుకుని చర్మకారుని ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కొవ్వూరు నియోజకవర్గంలోని ధర్మవరంనుంచి మలకపల్లి వరకూ తన కారులోనే పోశిబాబును ఎక్కించుకుని సీఎం ప్రయాణించారు. కారులో వెళ్తూ పోశిబాబుతో ముఖ్యమంత్రి వివిధ అంశాలపై మాట్లాడారు. పోశిబాబు నుంచి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. చర్మకారుడు పోశిబాబు కుటుంబ సభ్యుల వివరాలు, వాళ్లు ఏం చేస్తున్నారనే అంశంపై ఆరా తీశారు ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని కూడా ఎప్పటిలా కాకుండా.. వినూత్నంగా ప్రారంభించారు సీఎం చంద్రబాబు. భారీ వేదిక లేదు.. భారీ టెంట్లు లేవు.. కుర్చీలు లేవు.. దద్దరిల్లిపోయే సౌండ్ లేదు.. దిమ్మతిరిగిపోయే ఏర్పాట్లు లేవు. మండుటెండలో.. పంటల పొలాల మధ్యలో.. రైతన్నల సమక్షంలోనే.. సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన అన్నదాత సుఖీభవ పథకాన్ని.. ప్రశాంతమైన వాతావరణంలో విజయవంతంగా నెరవేర్చింది కూటమి ప్రభుత్వం. కల్లంలో ఏర్పాటు చేసిన మంచం మీదే కూర్చున్నారు. రైతులతో పాటే సింపుల్‌గా కుర్చీలో రిలాక్స్ అయ్యారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా రెట్టింపు సంక్షేమం అందుకున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని.. ఇంతకంటే తనకు కావాల్సిందేముందని బాబు చెబుతున్న తీరు చూస్తుంటే.. ఆయనలో వచ్చిన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

రోజుకు ఒక్కసారైనా నన్ను తలుచుకుంటారా...

ఎన్ని కష్టాలున్నా.. అవన్నీ తన వరకే పరిమితమని.. జనం సుఖ,సంతోషాలతో ఉండాలనేదే తన ఆకాంక్ష అని అంటున్నారు. రోజుకు ఒక్కసారైనా తనని తలుచుకుంటారా? అని జనాన్ని అడగడం కూడా కొత్తగా కనిపిస్తోంది. రాజకీయ నేతగా, సీఎంగా.. చంద్రబాబు రాజకీయ జీవితం ఎప్పుడూ విజన్, క్రమశిక్షణ, అభివృద్ధి అనే వాటి చుట్టే తిరుగుతూ ఉంటుంది. కానీ.. నవ్యాంధ్రప్రదేశ్ సీఎంగా రెండోసారి అధికారం చేపట్టాక.. బాబులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. పేదల సేవ అనే కార్యక్రమంతో.. జనంతో మమేకమై, వారి మధ్యే ఎక్కువ సమయం గడుపుతున్నారు. పేదల సేవకు పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల మధ్యకు తీసుకెళ్తూ కొత్త ఒరవడి సృష్టించారు. ఈ మార్పు కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు.. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే నిజమైన సంకల్పానికి నిదర్శనం. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపైనే దృష్టి. నిజానికి చంద్రబాబు ఎప్పుడు సీఎంగా ఉన్నా.. టెక్నాలజీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్థిక వృద్ధిపై దృష్టి సారించిన నాయకుడిగానే కనిపించేవారు. అమరావతిని ఆధునిక రాజధానిగా రూపొందించే విజన్‌తో.. ఆయనెప్పుడూ బిజీగానే గడిపేవారు. కానీ.. ఇప్పుడు చంద్రబాబు ఫోకస్ ఏపీ అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలు, పేదల సంక్షేమం చుట్టే తిరుగుతోంది.

**కుప్పంలో 250 కుటుంబాల దత్తత**

పీ4 పథకంలో భాగంగా.. తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఇందులో.. ఆయన కుటుంబం కూడా భాగస్వామ్యం కావడం విశేషం. ఇది.. చంద్రబాబులోని సామాజిక స్పృహని, నాయకత్వంలో సానుభూతిని ప్రతిబింబిస్తోంది.

## మండల అధ్యక్షుడుకి నియోజకవర్గం ఇంచార్జి పరామర్శ

**జంగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పితం**

**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు భీమనపల్లి గ్రామ వాస్తవ్యులు దోమల వెంకన్న యాదవ్ తండ్రి జంగయ్య ఇటీవల అనారోగ్యంతో మ ృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య సోమవారం భీమనపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకన్నను కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.. ఆయన వెంట ఏడు మండలాల టిడిపి అధ్యక్షులు, ఏడు మండలాల టిడిపి కార్యదర్శిలు, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, పగడాల లింగయ్య, శ్రీపతి రామ్ రెడ్డి, కాలనీ వేణుగోపాల్ రెడ్డి, ఎండి షరీఫ్,



గడ్డం క ృష?య్య, పుష్పల యాదయ్య, కాసర్ల అంజయ్య, దేవరకొండ సత్తయ్య, వీరమల్ల మల్లేష్, గుణగంటి శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, దోమల ముత్తయ్య, బేత నరసింహ, నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను కోమటిరెడ్డి క్యాంప్ ఆఫీసుగా ఎలా మారుస్తాడు.

**బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి.**

**నల్గొండ జులై 4 ప్రభాత సూర్య** డ్రామా బ్రదర్స్ ఆటలకు చరమగీతం పాడుతామని బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమకు సహకరిస్తే ఒక రకంగా సహకరించకపోతే ఒక రకంగా మాట్లాడడం కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఆది నుండి అలవాటేనని అన్నారు. ఎన్నో దశాబ్దాలు గా నల్లగొండ పట్టణం నడి వెంకటరెడ్డి తన క్యాంప్ ఆఫీసుగా మార్చడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. గడియారం చౌరస్తాలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు మంత్రులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు వచ్చినప్పుడు సేదతీరే వారని అలాంటి గెస్ట్ హౌస్ ను క్యాంపు ఆఫీసుగా మార్చడం వల్ల




నల్లగొండకు వచ్చే అతిధులు ఎక్కడ బస చేస్తారని వర్షిత్ రెడ్డి ప్రశ్నించారు. మంత్రి గా పనిచేస్తున్న కోమటిరెడ్డి ఇప్పటివరకు ఒక్క రాత్రి కూడా నియోజకవర్గ కేంద్రంలో బస చేయలేదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విస . ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజు యాదవ్, పోతేపాక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం




**950 మందికి డిగ్రీలు ప్రదానం**

**ల**హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో నాలుగో వార్షిక స్నాతకోత్సవం బహదూర్‌పల్లిలోని క్యాంపస్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 950 మంది విద్యార్థులు డిగ్రీలు అందుకున్నారు. ఇందులో 13 మంది పీహెచ్‌డీ స్కాలర్‌లు కూడా ఉన్నారు. ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, విద్య విభాగాల నుంచి గ్రాడ్యుయేట్ అయిన విద్యార్థులకు ఈ డిగ్రీలను ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్: ఈ వేడుకలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 21 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ముఖ్యంగా, కంప్యూటర్ ఎయిడెడ్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ విభాగంలో శరత్ చంద్ర 10.0 సీజీపీఏతో, అలాగే ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగంలో సోడాదశి రాహుల్ 9.82 సీజీపీఏతో బంగారు పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఎంబీఏ, ఎల్.ఎల్.బి, ఎం.ఏ, బీటెక్ నానోటెక్నాలజీ కోర్సులకు ఇది మొదటి స్నాతకోత్సవం కావడం విశేషం. దిగ్గజాల సమక్షంలో స్నాతకోత్సవం: ఈ కార్యక్రమానికి మహీంద్రా గ్రూప్ చైర్మన్, మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా అధ్యక్షత వహించాగా.. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ కో-చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జి.వి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టెక్ మహీంద్రా సీఈఓ ఎండీ మోహిత్ జోషి గౌరవ అతిథిగా విచ్చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందరరేగా మాట్లాడిన వైస్ ఛాన్సలర్ యాజులు మెదురి, విద్యార్థులు తమ రంగాల్లో అర్థవంతమైన క ృషి చేసేలా తీర్చిదిద్దడమే యూనివర్సిటీ లక్ష్యమని తెలిపారు. అలాగే, గత విద్యా సంవత్సరంలో యూనివర్సిటీ సాధించిన విజయాలను కూడా వివరించారు. భవిష్యత్తుపై ప్రముఖుల సందేశం: ముఖ్య అతిథి జి.వి. ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరం నేర్చుకోవాలని, సహకారంతో పని చేస్తూ కొత్త ఆలోచనలకు స్వాగతం పలకాలని సూచించారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు అనుభవం, పరిశోధన ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, మెరుగైన ప్రపంచాన్ని నిర్మించే ప్రపంచ పౌరులను తయారు చేయడమే తమ విశ్వవిద్యాలయం లక్ష్యమని చెప్పారు. సుస్థిరమైన, సమ్మిళిత వ్యవస్థలను రూపొందించడానికి విద్యార్థులు తమ విజ్ఞానాన్ని ఉపయోగించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తును తీర్చిదిద్దడంలో బాధ్యత, నమ్మకం, చర్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు. గౌరవ అతిథి మోహిత్ జోషి మాట్లాడుతూ, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని రూపొందించడంలో మహీంద్రా యూనివర్సిటీ ముందుందని ప్రశంసించారు. ఇండస్ట్రీ-అకాడెమియా సహకారం ద్వారా విద్యార్థులను భవిష్యత్ అవసరాలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

## పెబ్బేరు మున్సిపాలిటీలో పర్మిషన్ ఇవ్వక ఆగిపోయిన ఇండ్ల నిర్మాణాలు

**కనిపించని మున్సిపల్ టిపిఓ...**
**సమాధానం చెప్పని మున్సిపల్ అధికారులు**




**పెబ్బేరు. ఆగస్టు 4 ప్రభాత సూర్య** పర్మిషన్ ఇవ్వకపోవడంతో కొన్ని ఇండ్ల నిర్మాణం ఆగిపోయిన సంఘటనలు పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో చోటు చేసుకుంటున్నాయి. అందుబాటులో ఉండవలసిన మున్సిపల్ టిపీఓ అందుబాటులో లేకపోవడంతో ఇండ్ల నిర్మాణాలు కొన్ని నెలలుగా ఆగిపోయాయి. పెబ్బేరు మున్సిపాలిటీ ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయంలో కొన్ని రోజులుగా తిరుగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్,. మేనేజర్ ని అడగగా టీపిఓ లాంగ్ లివు పెట్టారని కచ్చితంగా టీపిఓ వచ్చేవరకు ఇల్లు నిర్మాణం చేపట్ట వద్దని వారు చెప్తున్నారు. వచ్చేది వానాకాలం అని ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వకపోతే ఇళ్ల నిర్మాణం చేయడానికి ఇబ్బంది అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఆర్థిక పరిస్థితులు బాగా లేక పర్మిషన్ ఇస్తే బ్యాంకులో లోను తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకోవడానికి ఎదురుచూస్తున్న కొంతమందికి ఇబ్బందికరంగా ఉందని దీని ద ృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కమిషనర్ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పెబ్బేరు పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## పలు దేవాలయాలకు విరాళాలు అందజేసిన కృష? మూర్తి చారి..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**రామచంద్రపురం మండలంలో ఆదివారం పలు దేవాలయాలలో జరిగిన బోనాలు మరియు తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో చైర్మన్ కంజర్ల క ృష?మూర్తి చారి కంజర్ల క ృష?మూర్తి చారి ఫౌండేషన్ తరపున నల్ల పోచమ్మ తల్లి బోనాల కొరకు 15, 116 రూపాయలు, కనకదుర్గ సేవా సమితి తొట్టెల ఊరేగింపు కొరకు 5000 రూపాయలు, బొంబాయి కాలనీ పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు, కాచిరెడ్డిపల్లి తొట్టెల మరియు ఫలారం బండి కొరకు 3000 రూపాయలు, దుర్గామాత బోనాల కొరకు 3000 రూపాయలు, శ్రీనివాస్ నగర్ కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు, బొంబాయి కాలనీ తొట్టెల ఊరేగింపు కార్యక్రమం కొరకు 3000 రూపాయలు,శ్రీ కట్ట మైసమ్మ తల్లి బోనాల జాతర పలారం బండి ఊరేగింపు కొరకు 3000 రూపాయలు విరాళాలు అందజేశారు. ఈ సందరరేగా క ృష?మూర్తి చారి అందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపి, అందరూ బాగుండాలని, మంచిగా వర్షాలు పడాలని, అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

**రోగ నిరోధక శక్తి పెరగాలంటే**
**శిశువుకు తల్లి ముర్రుపాలు తాపాల్సిందే**
**అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో**
**ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద సూచనలు**



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు బిడ్డకు పట్టించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ముమ్మడి యశోద అన్నారు... నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం అంగన్వాడి కేంద్రంలో సోమవారం రోజున తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ... తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలు అమ ృతంతో సమానమని అన్నారు. శిశువులో రోగ నిరోధక శక్తి పెరిగి సంపూర? ఆరోగ్యంగా ఉండాలంటే బిడ్డ పుట్టగానే గంటలోపు తల్లి ముర్రుపాలు తాపాలనీ అన్నారు, ఇలా ఆరు నెలల పాటు శిశువుకి తల్లిపాలనే ఇవ్వాలని ఆమె తల్లులకు సూచించారు.. సంపూర? ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలని అన్నారు. అనంతరం బాలింతలకు అవగాహన కల్పించారు....

## శ్రీ శ్రీ మారుద్వాతి మద్దెలమ్మ శిలాఫలకం ప్రారంభం



**చౌటుప్పల్. ఆగస్టు 04.ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ శ్రీశ్రీ మారుద్వతి మద్దెలమ్మ దేవాలయములో సోమవారం ఉదయం దేవాలయం కొత్త శాశ్వత సభ్యులందరి పేర్లతో వున్న శిలాఫలకంను పిల్లలమర్రి మధుసూదన్, అనిత దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం దేవాలయ ప్రాంగణములో నిర్మిచబడిన స్టోర్ రూమ్ ను నిర్మాణదాతలు కర్నాటి రామలింగం రాధికా దంపతులచే ప్రారంభించారు. అలాగే దేవాలయానికి బహుకరించిన బీరువా దాత డా.చోళ్ళేటి రాజయ్య మాణిక్యమ్మ దంపతులచే బీరువా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ మారుద్వతి మద్దెలమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు గుర్రం నర్సింహా, కార్యదర్శి గోషిక అంజయ్య, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం.. సంక్షోభంలోకి గ్రామాలలో పరిపాలన

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల జాప్యం.. గ్రామాలలో పరిపాలన సంక్షోభంలోకి నెట్టివేయబడిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్షం వళ్ళ రూ.2300 కోట్లు కేంద్ర ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయని జీతాలు లేక పారిశుధ్య కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ ఎస్ సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొల్లేటి శ్రీధర్, కిసాన్ మోర్చా నేత కొండపల్లి శ్రీదర్ రెడ్డిట్ తో కలిసి మాట్లాడారు.తెలంగాణలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరిలో, జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం 2024 జూన్‌లో, మున్సిపాలిటీల పదవీకాలం 2024 సెప్టెంబర్‌లో ముగిసినప్పటికీ, ప్రభుత్వం ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేదు. ఈ ఎన్నికల జాప్యం వల్ల గ్రామాలలో పరిపాలన పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయింది.ఏడాదిన్నర కాలంగా ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర ఆర్థిక సంఘం నుంచి వస్తున్న రూ.2300 కోట్లు నిధులు తెలంగాణకు ఆగిపోయాయి. ప్రతి గ్రామానికీ వెళ్లినా పారిశుధ్య కార్మికులు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న దురవస్థలు కనిపిస్తున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలు రేవంత్ రెడ్డి వరకు రాజ్యాంగ పుస్తకాన్ని చూపిస్తూ మాట్లాడే నాయకులు స్థానిక సంస్థల విషయంలో మాత్రం రాజ్యాంగ స్ఫూర్తిని ఎందుకు పాటించడంలేదు ఎన్నికల హామీలతో గాలిమాటలు మాట్లాడి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి, వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యారు.
ప్రజలకు మొహం చూపించలేని స్థితికి చేరడంతో? మళ్లీ మళ్లీ ఢిల్లీ టూర్లను మొదలుపెట్టారు.ప్రజలకు లాభం లేని విధంగా వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని టూర్ల పేరిట ఖర్చు చేస్తూ, ఇటలీ కుటుంబానికి వంచిన మెట్టు అవుతున్నారు. ఇటలీ కుటుంబాన్ని ప్రాధేయపడతూ..తన కుర్చీని కాపాడుకోవడం కోసం మాత్రమే ఢిల్లీకి పోతున్నడని ఆరోపించారు. ఇప్పటిదాకా 50 సార్లు ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి? టూరిస్ట్ సీఎం అన్న పేరుతో ప్రజల్లో నవ్వుల పాలయ్యారు. ఈ టూర్లలో ఉన్న జోష్.. ఆరు గ్యారెంటీలు, హామీల అమలులో లేదు.రేవంత్ ఇప్పటికైనా దుబారా ప్రయాణాలు బంద్ పెట్టి పాలనపై దృష్టిపెట్టాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. 10 ఏండ్ల అవినీతి, అరాచక, కుటుంబ పాలన పోయింది.. ప్రజల ఇబ్బందులు తొలగిపోతాయనుకుంటే... పెనంమీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా మారింది. ఇప్పుడు చేతగాని కాంగ్రెస్ పరిపాలన కారణంగా వందలరెట్లు ఇబ్బంది పడుతున్నరు. రాష్ట్రంలో అసమర్థ కాంగ్రెస్ పాలనలో యూరియా బ్లాక్ మార్కెట్ బారిన పడి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. కానీ సీఎం సహా మంత్రులు ప్రజల సమస్యలను పక్కనబెట్టి ఢిల్లీ టూర్లలో మునిగిపోయారు.రేవంత్...! ఇప్పటికైనా తెలంగాణ ప్రజల



ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో ఇటలీ కుటుంబం దగ్గర పడిగాపులు కాసి తాకట్టుపెట్టకు. ఇది మంచిది కాదని కాచం హెచ్చరించారు..తెలంగాణ హైకోర్టు స్పష్టంగా చెప్పింది.. సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలనీ, జూలై 25లోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తిచేయాలని. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఆ ప్రక్రియను పూర్తిచేయలేదు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదు. రాష్ట్ర శాసనసభలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించకుండా.. ఢిల్లీబాట పట్టడంలో ఔచిత్యం ఏంటి? రాజ్యాంగంలోని 243–ఆ(6) ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నిర్ణయించే పూర్తి అధికారమూ రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది. అసలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇయ్యలేక కాంగ్రెస్ కేవలం ప్రజలను మభ్యపెట్టేందుకు ఢిల్లీ బాట పట్టింది. ఇదంతా డ్రామా.. పైగా ప్రజల దృష్టి మరల్చేలా బిజెపిపై, బిజెపి నాయకులపై విమర్శలు చేస్తున్నరు. అందులో భాగంగానే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. ఈ రాష్ట్రానికి 10 మంది ముఖ్యమంత్రులున్నరు.. ఆ ముఖ్యమంత్రుల్లో తాను ఒక్కడినని నిరూపించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పడరాని పాట్లు పడుతున్నరు. అవసరం లేని పాదయాత్ర చేస్తూ తిప్పలపడ్తున్నరు.తెలంగాణకు బిజెపి నాయకులు శకునిలా దాపురించారని మహేశ్ కుమార్ గాడ్ ఆరోపణలు చేశారు. నిజానికి తెలంగాణ అభివృద్ధికి పట్టిన అసలైన రాహువు మాత్రం రేవంత్ రెడ్డే. రెవంత్ రెడ్డి ఒక శని లాగా తెలంగాణకు పట్టుకున్నడు. ఆయన సీఎం అయిన తర్వాతే రాష్ట్రవ్యాప్తంగా అభద్రత ముసురు కమ్మింది, అభివృద్ధి దారితప్పింది.నిధుల కొరత, పరిపాలనలో అయోమయం, కలుషిత రాజకీయాలు పెరిగాయి. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులకు భూములు కేటాయించకుండా అభివృద్ధిని ఆటంకపరిచారు. ప్రజల్లో తిరిగేందుకు ధైర్యం లేక ప్రతిపక్ష నాయకులపై తిట్లు, విమర్శలతోనే కాలం వెల్లదీస్తున్న దరిద్రపు పాలన కాంగ్రెస్ పార్టీది. ఇవన్నీ రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన రాహు గ్రహణ ప్రభావమే.రాముడు బీజేపీకి ఏమైనా సొంతమా? అని మహేశ్ కుమార్ గౌడ్ అడుగుతున్నారు... తెలుసుకోండి... అవును! బిజెపి రాముడికీ సంబంధం ఉంది. భారతదేశానికీ రాముడికీ, జాతీయతకూ రాముడికీ సంబంధం ఉంది. బిజెపి డీఎన్ఏ, భారతదేశ డీఎన్ఏ ? రెండింటిలోనూ శ్రీరామచంద్రుడే ప్రతిబింబంగా నిలుస్తారు.అయితే... కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ ఏమిటి? ఇటలీ డీఎన్ఏనా? లేక రావణాసురుడి డీఎన్ఏ కావొచ్చేమో... ఓసారి పరీక్షించుకోవాలి.కాంగ్రెస్ వారసత్వం రావణాసురునిదైతే, దాన్ని పాటించండి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో నడిపిస్తున్నది రాక్షస పాలన కాదా? తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ, నిరంకుశ పాలనను చూసి 'అయ్యో రామా!' ఏడుస్తున్నారు. పుట్టెడు దు:ఖంతో చలించిపోతున్నరు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆఖరికి రాముడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు.అయోధ్యలో రామమందిరం కోసం ఉద్యమించింది బిజెపి.. వందల ఏండ్ల భారతీయుల కలను సాకారం చేసింది. కాంగ్రెస్ పార్టీ రామమందిర ఉద్యమాన్ని వ్యతిరేకించింది. సుప్రీంకోర్టులో వ్యతిరేకంగా కేసులు పెట్టింది. రాముడి ఆనవాళ్లను కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించింది.శ్రీరాముడు ఈ దేశానికి ఆదర్శమూర్తి. ఆయన భారతీయుల, హిందువుల ఆరాధ్యదైవం. పరిపాలన అంటే ఏమిటో, కుటుంబ వ్యవస్థ ఎలా ఉండాలో, అన్నదమ్ముల మధ్య ఐక్యత ఎలా ఉండాలో ఆయన జీవితం ద్వారా నేర్పించారు. ఈ విలువలు కాంగ్రెస్ పార్టీకి లేకపోవడం వాళ్ల దురదృష్టం. అందుకే మహేశ్ కుమార్ గౌడ్ గారు ఆలోచించుకోవాలి. రాముడిని వ్యతిరేకించడమేనా వారి రాజకీయ ధోరణి?రాజకీయాల్లో ఆరోపణలు సహజం. వ్యక్తుల గురించి, పార్టీల గురించి మాట్లాడుకోవచ్చు. కాని దేవుళ్ల గురించి, ధర్మం గురించి జాగ్రత్తగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాం.ధర్మం గురించి, రాముడి గురించి ఇష్టానుసారంగా మాట్లాడితే దేశ ప్రజలు చూస్తూ ఊరుకోరు. కాంగ్రెస్ పార్టీలో పది మంది ముఖ్యమంత్రులు.. మంత్రులు ప్రతి వంద కిలోమీటర్లకు హెలికాప్టర్ వాడుతూ ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నరు. హెలికాప్టర్ లో పోవడం కోసం కొట్లాడుతున్నరు.హెలికాప్టర్లు.. ఢిల్లీ టూర్లు.. స్పెషల్ ట్రైన్లు.. ఇది కాంగ్రెస్ పాలన. దమ్ముంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పేర్కొన్న హామీలు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. లేకుంటే చేతగాకపోతే తప్పు ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలని హెచ్చరిస్తున్నాం.ఎమ్మెల్సీ కవిత.. ఇంట్లో కుటుంబమే రానియ్యడం లేదు. ఏకాకిగా మారారు. సొంత పార్టీ నాయకులే కవితపై విమర్శలు చేస్తున్నరు. ఎంపీగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కవిత ఏనాడు బీసీల కోసం పనిచేయలేదు. బీసీల రిజర్వేషన్లు 34 నుంచి 22 శాతానికి తగ్గించింది కేసీఆర్ పాలనలోనే.. ఇప్పుడు బీసీల పట్ల కపట ప్రేమ చూపించడం సిగ్గుచేటు.ఎమ్మెల్సీ కవిత తన కుటుంబంలో ఆస్తుల గొడవ జరుగుతోంది. దాంతో ప్రస్టేషన్ లో ఆమె ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు.52

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక

**నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు**

**దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**

భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత? సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

**రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**



దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ?వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ?ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.

**చేనేత రంగంలో బలపడాలి**

వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే? అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, 'పుండు ఒక చోట అయితే? మందు మరోచోట రాస్తున్నారు' ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టు చీరల నుంచి పష్మినా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి.

# స్పోర్ట్స్ పాలసీతో తెలంగాణ సర్కార్

**హైదరాబాద్ :** పాత క్రీడావిధానాన్ని సమూలంగా మార్చి.. సరికొత్త స్పోర్ట్స్ పాలసీతో దూసుకెళ్తోంది రేవంత్ సర్కార్.. హైదరాబాద్ ఊఎఅఅ వేదికగా జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కాంక్లేవ్ ఫస్ట్ ఎడిషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నూతన క్రీడా విధానం ఆవిష్కృతమైంది. ఒలింపిక్ పతకాలే మన పాలసీ లక్ష్యమని, ఆ విధంగా తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. యువత క్రీడామైదానాల్లో లేకపోవడంతో దేశం చాలా నష్టపోతోందన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి స్టేడియమ్‌ను ప్రస్తావించారు.ఉద్యమంలో ముందుభాగంలో నిలబడి పోరాడిన యువత.. గత ప్రభుత్వ విధానాలు సరిగా లేకపోవడం వల్ల వ్యసనాల బారిన పడిందని ప్రభుత్వం భావిస్తోంది. యువతీయువకుల్లోని బలమైన పోరాట స్ఫూర్తిని క్రీడల వైపు మళ్లించాలన్నది సర్కార్ ఆలోచన. క్రీడా విధానంలో రాజకీయాల జోక్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో



పబ్లిక్, ప్రైవేట్ ఉమ్మడి భాగస్వామ్యంతో కొత్త స్పోర్ట్స్ పాలసీని రూపొందించారు. కార్పొరేట్ కంపెనీల్లో సక్సెస్ స్టోరీ ఉన్నవాళ్లు, క్రీడల్లో రాణించి పతకాలు తెచ్చి దేశానికి గర్వకారణంగా నిలబడ్డవాళ్లు పాలసీలో కీలకంగా మారబోతున్నారు. చదువుల్లోనే కాదు, క్రీడల్లో రాణించేవాళ్లకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలబడుతుందని, అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్, సిరాజుద్దీన్, నికత్ జరీన్ లాంటి స్పోర్ట్స్ స్టార్ల అనుభవాన్ని ఉపయోగించుకుంటామని చెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. అన్ని రంగాల్లో ప్రపంచంతో పోటీపడుతున్నాం.. క్రీడల విషయంలో మాత్రం ఎందుకు బలహీనంగా ఉన్నాం.. అని మనల్ని మనం ప్రశ్నించుకో వాలన్నారు. భారత్‌కు బలమైన క్రీడావేదిక కావాలి.. అందులో తెలంగాణ ప్రధానంగా ఉండాలి అని పిలుపునిచ్చారు

## గ్రీవెన్స్ డే.. బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 19 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## అధికారిక పర్యటనలో మొదటి సారి రాష్ట్ర అధ్యక్షుని రాక

**– కార్యకర్తలు బలంగా ఉన్నా నిర్దేశం చేయలేని నాయకత్వం**

**– బిజెపిలో గ్రూపుల విభేదాలు వీడేనా**

**పెద్దపల్లి :** పెద్దపల్లిజిల్లాలో బిజెపికి కార్యకర్తలు, అభిమానులు మెండుగానే ఉన్నా వారికి సరైన దిశా నిర్దేశం చేసే నాయకులు లేకపోవడమే పెద్ద అవరోధంగా మారిందనేది బహిరంగ రహస్యం. ఇక్కడ రెండు గ్రూపులుగా మారిన నాయకత్వంతో ఆ పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడి పోయారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి పగ్గాలు చేపట్టిన రామచంద్ర రావు ద్వారా ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పడుతుందనే భావన కార్యకర్తలు, క్రింద స్థాయి నాయకుల్లో ఆశలను చిగురింప చేస్తున్నాయి. గతంలో ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినా ఎవరు కూడా ఇలా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. కాగా పెద్దపల్లి నియోజకవర్గం లో రెండు వర్గాలుగా రాజకీయాలు సాగుతున్నాయి. ఒకటి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మరొక వర్గం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్న దుగ్యాల ప్రదీప్ కుమార్. అయితే గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దుగ్యాలకు ఇవ్వగా ఆయనకు ఆ పార్టీ స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలువ లేకపోయిందనే ప్రచారం జోరుగా సాగింది. ఇక వీరిద్దరూ కూడా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉండరనే అపవాదు కూడా బిజెపిలో బలమైన వాదన చోటు చేసుకున్నది. గతంలో కూడా ఆదినాయకత్వం ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించలేదు పైగా గ్రూపు రాజకీయం. దీంతో చాలా మంది పార్టీలోని ఓ వర్గం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు లోపాయి కారంగా మద్దత్తుగా నిలిచారనే ఆరోపణలు ఉన్నాయి. ఇక రాష్ట్ర నాయకత్వం కూడా పెద్దపల్లి జిల్లాతోపాటు పెద్దపల్లి నియోజకవర్గాన్ని పక్కన పెట్టేశారనే విషయాలు అందరికి తెలిసిన బహిరంగ రహస్యం. ఇప్పటికి జిల్లా అధ్యక్షులు, ఆ స్థాయి నియామకాల్లో కూడా ఆ వర్గాల బలమే బలంగా పని చేశాయి. దీంతో చాలా మంది కార్యకర్తలు, నాయకులు పక్క పార్టీల వైపు దృష్టి సారించారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాష్ట్ర అధ్యక్షుల రాక ఈ గ్రూపులకు బలమైన సంకేతాలు ఇవ్వనున్నట్లుగా తెలుస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో కష్ట పడ్డ వారికే భవిష్యత్ లో అవకాశాలు ఉంటాయానే వాదనలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా రాష్ట్ర అధ్యక్షుని రాకతోనైనా గ్రూపు రాజకీయాలకు తెరపడుతుందో లేదో వేచి చూడాలి.

## ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**ప్రజావాణి ఫిర్యాదులు 43**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,ఆర్డీవో లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీఓలు మధు సుధన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డీఆర్డీవో రఘు వరన్,డీపీవో మధన్ మోహన్,వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**మాజీమంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు కలసి వినతి పత్రం అందచేశారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు నిర్మించాలని సంకల్పంతో దాదాపు 80 గజాల విస్తీర్ణం లో అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి నూకపెల్లి అర్బన్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని జీవన్ రెడ్డి అన్నారు.ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం విడిపోవడం టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 2,000 ఇందిరమ్మ ఇండ్లను కూల్చివేసి వాటి స్థానంలో 4,520 డబులు బెడ్ రూమ్ లను నిర్మించారని,మిగతా 1611 ఇందిరమ్మ ఇండ్లు వివిధ దశలలో ఉండగా వాటి నిర్మాణానికి 52 కోట్ల రూపాయలు అవసరమని కలెక్టర్ నివేదించారు.కానీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాల కల్పన పేరుతో అందులో నుండి 100 ఇండ్లను తొలగించారని ఆన్నారు.దీంతో చాలామంది ఇందిరమ్మ ఇండ్లను కోల్పోవడం జరిగిందని జీవన్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వానికి కోరారు,..3,500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కేవలం 500 మంది మాత్రమే ప్రస్తుతం నివాసం ఉంటున్నారని,మిగతా 3000 మంది ఎందుకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు రావడం లేదు వాళ్ళు నిజంగా అర్హులా ? కాదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.నూతనంగా ఇండ్లు నిర్మించినప్పుడు వెంటనే అన్ని రకాల సదుపాయాలు ఏర్పడడం అనేది సాధ్యం కాదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్లు కోల్పోయిన బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి వ్యతిరేకంగా పెద్దకొత్తపల్లిలో కుల సంఘాల నాయకుల నిరసన

**నాగర్ కర్నూలు :** పెద్దకొత్తపల్లి లో ఎంపి మల్లు రవికి వ్యతిరేకంగా కుల సంఘాల నాయకులు నిరసన కు దిగారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దండు నరసింహ పై ఎంపీ మల్లురవి చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. ప్రధాన రహదారిపై రాస్తారోకొ చేపట్టారు. .ఈ నెల 2న జరిగిన డిప్యూటీ సిఎం మల్లు.భట్టి విక్రమార్క పాల్గొన్న బహిరంగ సభలో తనపై నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు.రవి చేసిన అనుచిత వ్యాఖ్యలను మార్కెట్ కమిటీ ఛైర్మన్ దండు నర్సింహ ఖండించారు. పీ మల్లు రవి వెంటనే తనకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.ఆయనకు మద్దతుగా కుల సంఘాలు పలు ఏకమయ్యాయి... బైకాట్ మల్లురవి – గో బ్యాక్ మల్లు రవి అని నినాదాలతో కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో చేపట్టారు.. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ పార్టీ పెట్టిన అభ్యర్థి అని ఖమ్మం జిల్లాకు చెందిన స్థానికేతరుడు అయిన ఎంపీ మల్లు రవిని పెద్దకొత్తపల్లి లో అత్యధిక మెజార్టీతో గెలిపించాం. అయినా మమ్ములను కించపరిచి మాట్లాడడం తగదని అంటూ కొల్లాపూర్ లో ఎంపీ మల్లు రవి ఎలా పర్యటిస్తాడో చూస్తాం, ఆయన పర్యటనలను అడ్డుకుంటాం హెచ్చరించారు






# వంద కోట్ల మార్క్‌ని అవలీలగా దాటేసిన యానిమేటెడ్ మూవీ.. మహావతార్ నరసింహాకి కలెక్షన్ల వర్షం

ఒక సినిమా విజయం సాధించాలంటే భారీ బడ్జెట్, స్టార్ హీరోలు, రొంటిక్ సీన్లు, ఐటెం పాటలు అవసరం లేదని 'మహావతార్ నరసింహ' యానిమేషన్ చిత్రంతో రుజువైంది. స్టార్ కాస్టింగ్ లేని ఈ సినిమా ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంటుంది.. రొటీన్ కమర్షియల్ ఫార్ములాలకు దూరంగా, కథకే ప్రధానంగా నిలిచిన ఈ చిత్రం భారత బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోంది. హెూంబలే ఫిల్మ్స్ (కేజీఎఫ్, కాంతార, సలార్ ఫేమ్) మరియు క్లీమ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ చిత్రం, జూలై 25న దేశవ్యాప్తంగా పరిమిత థియేటర్లలో విడుదలైంది. ఇప్పటికీ ప్రేక్షకుల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. దేవతల – రాక్షసుల మధ్య మహా సంగ్రామాన్ని ఆధారంగా తీసుకొని, ప్రహ్లాదుని చరిత్ర, హిరణ్యకశిపుడితో విష్ణువు రూపమైన నరసింహుడు పోరాటం వంటి పౌరాణిక అంశాల ఆధారంగా ఈ చిత్రాన్ని దర్శకుడు అశ్విన్ కుమార్ తెరకెక్కించారు. ?15 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం తొలి రోజు ?1.75 కోట్లు మాత్రమే వసూలు చేసింది. కానీ మౌత్ టాక్ బలంగా ఉండటంతో కలెక్షన్లు భారీగా పెరిగాయి. 10 రోజులకు గాను ?105 కోట్లు వసూలు చేసి భారత చరిత్రలో అత్యధికంగా వసూలు చేసిన యానిమేటెడ్ సినిమాగా నిలిచింది. 'మహావతార్ నరసింహ' విజయం ద్వారా మరోపక్క పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. హిందూ సంస్థలు, స్వామీజీలు కూడా ఈ చిత్రాన్ని స్వయంగా ప్రమోట్ చేయడమే కాక, ప్రత్యేక ప్రదర్శనలకు హాజరవుతున్నారు. హైదరాబాద్‌లో 200 మంది స్వామీజీలు కలిసి ఓ థియేటర్‌లో ఈ సినిమా ప్రత్యేకంగా వీక్షించడం, ఈ చిత్రం ప్రాచుర్యం ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తుంది. ఈ విజయం 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'పై భారీ అంచనాలను నెలకొల్పుతోంది. రాబోయే రోజుల్లో మరిన్ని పౌరాణిక కథల ఆధారంగా యానిమేషన్ సినిమాలు వెలుగు చూడబోతున్నాయి. రానున్న రోజులలో మరిన్ని భారతీయ యానిమేషన్ సినిమాలకు దారి తీసే మార్గదర్శక చిత్రంగా మహావతార్ నరసింహ నిలవబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.



# ఇండస్ట్రీని ఊపేయడానికి రెడీ అవుతున్న మరో క్రేజీ హీరోయిన్


ఈ మధ్యకాలంలో ఓటీటీ కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. థియేటర్స్ లో వచ్చే సినిమాలతో పాటు ఓటీటీలో విడుదలయ్యే సిరీస్లు , సినిమాల కోసం ప్రేక్షకులు రెట్టింపు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. దాంతో ఓటీటీలో సినిమాలకు, వెబ్ సిరీస్ లకు విపరీతమైన రెస్పాన్స్ వస్తుంది. ప్రతి వారం పదుల సంఖ్యలో సినిమాలు, సిరీస్ లు రిలీజ్ అవుతున్నాయి. థియేటర్స్ లో సినిమాలు చూస్తున్న ఆడియన్స్ ఓటీటీలోనూ సినిమాలు సినిమాలను ఆదరిస్తున్నారు. ఇప్పటికే చాలా వెబ్ సిరీస్ లు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. చాలా మంది సినీ సెలబ్రెటీలు కూడా వెబ్ సిరీస్ లకు మొగ్గుచూపుతున్నారు. ఒకప్పుడు సినిమాల్లో రాణించిన వారు ఇప్పుడు వెబ్ సిరీస్ లోకి అడుగుపెడుతున్నారు. ఈ క్రమంలోనే ఒకప్పుడు హీరోగా ప్రేక్షకులను ఆకట్టుకొని. ఆతర్వాత బిగ్ బాస్ తో మంచి పేరుతెచ్చుకున్న హీరో శివాజీ కూడా మొన్నామధ్య ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. అదే 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ . 1990 కాలం జనరేషన్ పిల్లలు, తల్లి తండ్రులు, అప్పటి పరిస్థితులు ఈ వెబ్ సిరీస్లో చూపించారు. చక్కటి ఎమోషన్స్, ఆకట్టుకునే సంభాషణలు, చక్కటి మ్యూజిక్ ఆకట్టుకున్నాయి. సురేష్ బొబ్బిలి కంపోజ్ చేసిన ఈ సిరీస్ ఓ తెలుగు ఓటిటి మాధ్యమం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సిరీస్ వచ్చి చాలా రోజులు అవుతున్నా.. ఇప్పటికీ దీన్ని రిపీట్ గా చూసే ఆడియన్స్ ఉన్నారు. ఇక ఈ సిరీస్ లో నటించిన అందరూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ఈ సిరీస్ లో సుచితా డేవిడ్ పాల్ అనే పాత్రలో కనిపించిన చిన్నది గుర్తుందా.? ఈ చిన్నదాని పేరు స్నేహల్ కామత్. ఈ బ్యూటీ పలు సినిమాల్లో నటించింది. కాగా 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ సిరీస్ లో తన నటనతో క్యూట్ నెస్ తో కట్టిపడేసింది. ఈ సిరీస్ తో స్నేహల్ కామత్ కు మంచి పేరు వచ్చింది. అంతే కాదు అరవింద సమేతసినిమాలో పూజా హెగ్డే ఫ్రెండ్ పాత్రలో కూడా నటించింది స్నేహల్. అలాగే కైలాసపురం అనే వెబ్ సిరీస్ లోనూ నటించింది. 90'%o% మిడిల్ క్లాస్ బయోపిక్ తర్వాత ఈ అమ్మడు కోసం ఆడియన్స్ గూగుల్ ను గాలించారు. ఇక ఈ భామ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కూడుతున్నాయి.



# హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు జటాధర టీజర్ అప్‌డేట్ లుక్

టాలీవుడ్ యాక్టర్ సుధీర్ బాబు నటిస్తోన్న చిత్రం జటాధర వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ మూవీ టీజర్‌ను ఆగస్టు 8న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు కొత్త లుక్ షేర్ చేశారు. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా వస్తోన్న ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాపులర్ జీ స్టూడియోస్ భాగస్వామ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యాక్షన్‌తో కూడిన ఉత్కంఠభరితమైన సన్నివేశాలు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతున్న టీజర్ అప్‌డేట్ లుక్ హింట్ ఇచ్చేస్తుంది.. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయాయి. దీంతో తన ఆశలన్నీ జటాధరపైనే పెట్టుకున్నాడు.

# బైక్ మెకానిక్ నుంచి ఇప్పుడు ఇలా.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నా..



సినిమా ఇండస్ట్రీలోనే అతను టాప్ హీరో. ఆయన సినిమా వస్తుందంటే చాలు అభిమానులు పూనకాలతో ఊగిపోతుంటారు. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేని ఓ సాధారణ సికింద్రాబాద్ కుర్రాడు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నాడు. హీరోగా ఒకొక్క మెట్టు ఎక్కుతూ స్టార్ హీరోగా మారాడు. ఎన్నో సవాళ్లు, అవమానాలను ఎదుర్కొని స్టార్ హీరోగా ఎదిగాడు. తెలుగు, తమిళంలో ఎన్నో హిట్ చిత్రాల్లో నటించి మెప్పించాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. దక్షిణాదిలో అత్యధిక ఫ్యాన్ బేస్ హీరో అతను. రీసెంట్ డేస్‌లో వరుసగా హిట్స్ అందుకున్నాడు. ఇంతకీ అతడు ఎవరో తెలుసా.. ? తమిళ్ హీరోలకు తెలుగులోనూ మంచి క్రేజ్ ఉంటుంది. తెలుగులో విపరీతమైన ఫ్యాన్ బేస్ ఉన్న హీరోల్లో అజిత్ ఒకరు. 1971 మే 1న సికింద్రాబాద్ లో జన్మించారు అజిత్. తండ్రి పి.సుబ్రమణ్యం కేరళకు చెందిన వ్యక్తి. చిన్నప్పటి నుంచి చదువుపై అంతగా ఆసక్తి లేని అజిత్.. కేవలం 10వ తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. ఆ తర్వాత బైక్ మెకానిక్ గా పనిచేశాడు. చదువులో ప్రావీణ్యం లేకపోయినా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లీష్ భాషలు అనర్గళంగా మాట్లాడతాడు. తెలుగు, తమిళంలో అనేక హిట్ చిత్రాల్లో నటించి టాప్ హీరోగా ఎదిగాడు అజిత్. తాజాగా అజిత్ ఓ ఎమోషనల్ నోట్ షేర్ చేశాడు. సినిమా ఇండస్ట్రీలో నేను 33 ఏళ్లు పూర్తి చేసుకున్నా%ఔ% ఈ సందర్భంగా మీతో కొన్ని విషయాలు పంచుకోవాలనుకుంటున్నా.. గడిచిన ప్రతి సంవత్సరం నాకు ఓ మైలు రాయి. మరెన్నో మైలు రాళ్ళకోసం ఎదురుచూస్తున్నా.. ఈ అందరి ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నా.. నా ఈ ప్రయాణం అంత ఈజీగా సాగలేదు. నేను సినిమా బ్యాగ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచి రాలేదు. ఎన్నో సవాళ్లు , అవమానాలు ఎదుర్కున్నా..జీవితంలో ఎన్నో మానసిక ఒత్తిడిలు, ఎదురుదెబ్బలు, వైఫల్యాలు నిరంతరం పరీక్షించాయి. కానీ నేను ఎప్పుడూ ఆగిపోలేదు. అన్నింటిని ఎదుర్కొన్నా.. సినిమాల్లో ఊహించని ఫ్లాపులు చూశా.. ఇక నేను ముందుకు సాగలేను అనుకున్న ప్రతిసారి మీరు ప్రేమతో నన్ను ప్రోత్సహించారు. నా దగ్గర ఏమీ లేనప్పుడు కూడా మీరు నాతో ఉన్నారు. నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ప్రేమే అందుకు కారణం.. ఇలాంటి గొప్ప అభిమానులు దొరకడం నా అదృష్టం. నా భార్య షాలిని లేకపోతే ఇదంతా సాధ్యమయ్యేది కాదు. ఇక రేసింగ్ లోనూ నన్ను చాలా మంది అవమానించారు, నన్ను ఆడుకోవాలని చూశారు. రేసింగ్‌లోనూ మనదేశం గర్వపడేలా చేస్తానని మాటిస్తున్నాను అంటూ అజిత్ రాసుకొచ్చారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.